


మొక్కనాటుతున్న భన్వర్‌లాల్

బుల్లెట్ కన్నా.. బ్యాలెట్ మిన్న

- 18సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి
- ఎన్నికల్లో మద్యం, డబ్బును నిరోధించండి
- పార్టీ ఫిరాయింపులపై రాజ్యాంగ సవరణ చేయాలి
- ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్

7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



నాగర్‌కర్నూల్
మంగళవారం 1, ఆగస్టు 2017 | పేజీలు 20

- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు
- వాస్తవాలను దాచారంటున్న గ్రామస్థులు
- స్థానికుల అభ్యంతరాలు బేఖాతరు
- తవ్వకాల కోసం కొనసాగుతున్న ఏర్పాట్లు
- పురాతన కట్టడాలకు పొంచి ఉన్న ముప్పు
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులు, మత్స్య కారుల ఆందోళన

3

బొల్లిగట్టు.. కొల్లగొట్టొద్దు



బొల్లిగట్టుపైనున్న చలువరాయి

సింగవట్నం గ్రామం

బొల్లిగట్టు చలువ రాయి తవ్వకాలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే మైనింగ్‌కు అనుమతులిచ్చారంటూ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా తవ్వకాలకు అనుమతులిచ్చి ప్రఖ్యాత దైవక్షేత్రం సింగవట్నం ఉనికికే ముప్పు తెస్తున్నారని ఆరోపిస్తున్నారు. మైనింగ్ కోసం చేపట్టే బ్లాస్టింగులతో శ్రీవారి సముద్రం చెరువు కట్ట దెబ్బతింటుందని, దాదాపు రెండు వేల మంది మత్స్యకారుల కుటుంబాలు ఉపాధి కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాలకు నిరసనగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులు మత్స్యకారులు సోమవారం గుట్ట వద్ద వంటావార్పు నిర్వహించారు. అనుమతులు రద్దు చేసేంత వరకూ ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ● ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్

మంచి రోజులొచ్చాయ్!



సబ్‌స్టేషన్ వద్ద విధి నిర్వహణలో విద్యుత్ కార్మికులు

3

- ఫలించిన విద్యుత్ కార్మికుల పోరాటం
- 249 మంది ఉద్యోగాల క్రమబద్ధీకరణ
- కాంట్రాక్టు కార్మికుల హర్షం
- మమ్మల్ని కూడా ఆదుకోవాలి
- మీటర్ రీడర్లు, ట్రాన్స్‌ఫార్మర్ మెకానిక్‌ల విజ్ఞప్తి

- ముర్రుపాలు బలవర్ధకం
- శిశువుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష
- రోగనిరోధక శక్తిని పెంచుతాయి
- ఆరు నెలల వరకు కచ్చితంగా ఇవ్వాలి
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు
- ఇంటింటి ప్రచారంతో ప్రజలకు అవగాహన

అమ్మపాలు అమృతం



మధ్య పేజీల్లో..

అమ్మ పాలు అమృతసమానమని, ఆరు నెలల వరకు తల్లి పాలు తాగించాలని వైద్యులు సూచిస్తున్నారు. తొలిగంటలో శిశువులకు ముర్రుపాలు తాగిస్తే రోగనిరోధక శక్తి పెరుగుతుందని చెప్తున్నారు. బిడ్డలకు పాలివ్వడం తల్లికి కూడా మేలని, బ్రెస్ట్ క్యాన్సర్ వంటి వ్యాధులు దరి చేరవని అంటున్నారు. నేటి నుంచి తల్లి పాల వారోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాధాన్యంపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం...

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆగస్టు 15 నుంచి

మొబైల్ పశువైద్య సేవలు

- పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి అంజిలప్ప



అచ్చంపేట: జిల్లాలో రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న పశువులకు, గొర్రెలకు వైద్యం అందించేందుకు పూర్తి స్థాయిలో పశువైద్య సిబ్బంది లేకపోవడం ఇబ్బంది కల్గించే విషయం. ఖాళీలను భర్తీచేసి సరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తే మెరుగైన వైద్యసేవలు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పశు సంవర్ధకశాఖ జిల్లా అధికారి అంజిలప్ప అన్నారు. ఆగస్టు 15 నుంచి మొబైల్ వైద్యసేవలు అందించేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నామని తెలిపారు. సోమవారం ఆయన ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు.

జిల్లాలో ఎన్ని పశువులు, గొర్రెలు ఉన్నాయి ?

జిల్లాలో ఆవులు, ఎద్దులు 2 లక్షల 40 వేలు ఉంటే, గేదెలు లక్ష 6 వేలు ఉన్నాయి. గొర్రెలు 6 లక్షల 80 వేలు, మేకలు లక్షా 20 వేలు ఉన్నాయి.

జిల్లాలో వెటర్నరీ ఆసుపత్రులు ఎన్ని ఉన్నాయి.. సిబ్బంది సరిపడా ఉన్నారా ?

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు మొత్తం 89 ఆసుపత్రులు ఉన్నాయి. ప్రస్తుతం 25 మంది పశు వైద్యులు ఉన్నారు. 8 ఖాళీలు ఉన్నాయి. తాలుకా స్థాయిలో 2 ఖాళీలు. 58 మంది కంపౌండర్లు ఉండాల్సి ఉండగా 24 ఖాళీలు ఉన్నాయి. వీఏ పోస్టులు 27కు 27 ఖాళీలు, ఎన్ఎస్ఎల్ 27కు 20 ఖాళీలున్నాయి. జేవీఓలు 5కు 5 ఖాళీలు ఉన్నాయి. వీఎల్ఓ 3 ఖాళీలు ఉన్నాయి.

జిల్లాకు ఎన్ని గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి ? ఎన్ని పంపిణీ చేశారు ?

పథకం ప్రారంభమైన నాటినుంచి జూలై వరకు టార్గెట్ 2347 ఉండగా ప్రస్తుతం 1337 టార్గెట్‌ను పూర్తి చేశాం. ఒక సంవత్సరంలో మార్చి నుంచి మార్చి వరకు 19253 ఇవ్వాల్సి ఉంది.

గ్రామాల్లో గొర్రెలు, పశువులు పెరుగుతున్నాయి.. కదా వీటికి వైద్యం ఎలా అందుతోంది?

ప్రభుత్వం యాదవులకు గొర్రెల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన తదుపరి ప్రతి నియోజకవర్గానికి ఒక మెబైల్ వైద్యశాలను మంజూరు చేసింది. ఆగస్టు 15 నుంచి ఈ మొబైల్ సేవలు ప్రారంభించనుంది. 1962 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేస్తే సిబ్బంది ఆయా గ్రామాలకు వెళ్లి పశువులకు వైద్యం అందిస్తారు.

పశుగ్రాసం అందుబాటులో ఉందా ?

జిల్లాలో వర్షాలు సమృద్ధిగా పడడంతో పచ్చిక బయళ్లు బాగానే ఉన్నాయి. పశుగ్రాసానికి ఇబ్బంది లేదు. నవంబర్ నుంచి రైతులకు కావాల్సిన గడ్డి విత్తనాలను పంపిణీ చేస్తాం.

మంచి రోజులొచ్చాయ్..

- రాష్ట్ర సాధన ఫలాలను అందుకున్న విద్యుత్ కార్మికులు
- క్రమబద్ధీకరణ చేసిన ప్రభుత్వం
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విద్యుత్ కార్మికుల కుటుంబాల్లో ఆనందం
- జిల్లా వ్యాప్తంగా 249 మంది రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తింపు



రెగ్యులరైజ్ చేయాలని ధర్నా చేస్తున్న విద్యుత్ కార్మికులు (ఫైల్)

కొల్లాపూర్‌రూరల్: విద్యుత్ శాఖలోని ఆయా విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మంచి రోజులొచ్చాయి. వీరిని రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేస్తూ ఉత్తర్వులు వెలువరించడంతో సర్వత్రా ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయి. చాలీచాలని జీతమైనా పొట్టకూటి కోసం ప్రాణాలను ఫణంగాపెట్టి వేల సంఖ్యలో విద్యుత్ కార్మికులు విధులు నిర్వహించేవారు. అందరి ఇళ్లలో విద్యుత్ కాంతులు వెలిగిస్తున్న వీరి జీవితాలల్లో చీకటి తప్ప వెలుగుకు తావు లేదు. స్వరాష్ట్రం సాధిస్తే తమ సమస్యలను పరిష్కారం లభిస్తుందని భావించి తెలంగాణ ఉద్యమానికి ఆయువు పట్టయ్యారు. అర్ధాకలితో తెలంగాణ ఉద్యమంలో మమేకమై చివరకు ఫలితం దక్కించుకున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దమనసుతో వందలాది మంది కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత నిస్తూ ఫైల్‌పై సంతకం చేశారు. కాగా విద్యుత్ సబ్‌స్టేషన్లల్లో పనిచేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేసే కార్మికులు, మీటర్ రీడింగ్ కార్మికులు తమను కూడా రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సంస్థల్లో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్న 20.903 మంది కార్మికుల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. వీరిని ఆర్టిజన్ లుగా గుర్తిస్తారు. ట్రాన్స్‌కోలో 4.197 మంది, జెన్‌కో కోలో 2.914 మంది, ఎన్పీడీసీఎల్‌లో 4.33 మంది ఎస్‌పీడీసీఎల్‌లో 9.459 మంది కాంట్రాక్ట్ కార్మికులు రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించబడ్డారు. నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా 249 మంది కార్మికులు రెగ్యులర్ అవుతున్నారు.

గ్రేడ్‌ల వారీగా పెరగబోతున్న పే స్కేల్

ఆర్టిజన్ గ్రేడ్ 1 రూ. 12.155 - 220 రూ.12815-270, రూ.14975 - 305 రూ.16550
ఆర్టిజన్ గ్రేడ్ 2 రూ. 9535 - 190, రూ. 11055 - 220, రూ.12815 - 270 - రూ.14975
ఆర్టిజన్ గ్రేడ్ 3 రూ. 7605 - 130, రూ. 8255 -160, రూ. 9535 - 190 - రూ.11055
ఆర్టిజన్ గ్రేడ్ 4 రూ. 6175 - 80, రూ. 6415 - 100, రూ. 7215 - 130 - రూ. 8255

చాలీచాలని జీతాల నుంచి భారీ స్థాయిలో జీతాలు పెంచడం, ఉద్యోగ భద్రత కల్పించడంతో విద్యుత్ కార్మికుల్లో సంతోషం నెలకొంది. సంతోషం వెనక అనేక కష్టానష్టాలను కూడా విద్యుత్ కార్మికులు అనుభవించారు. పని చేసేటప్పుడు వారికి సరైన రక్షణ లేక పోవడం గాయాలపాలు కావడంతో పాటు ప్రాణాలు పోగొటుకున్న సంఘటనలు కూడా ఉన్నాయి. కుటుంబ పోషణ కోసం విద్యుత్ సంస్థల్లో పని చేసి ప్రాణాలు పోగొట్టుకున్న కుటుంబాలను కూడా ప్రభుత్వం ఆదుకునేందుకు ముందుకు రావాలని కొంత మంది బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. అలాగే విద్యుత్ కార్మికులకు సరైన రక్షణ కల్పించడంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని, భద్రపై కమిటీలను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. తెలంగాణ పోరాట ఫలితంను ఆనందంగా స్వీకరిస్తున్నాం అంటు కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

మా సంగతేమిటి సారూ..

జిల్లావ్యాప్తంగా వందల సంఖ్యలో మీటర్ రీడింగ్, ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు చేసే కార్మికులు సబ్‌స్టేషన్లలో పనిచేస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో వీరు కూడా క్రియాశీలంగా పనిచేశారు. తెలంగాణ వస్తే తమను కూడా రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తారనే ఆశతో ఉద్యమంలో భాగస్వాములయ్యారు. తెలంగాణ వచ్చి ప్రభుత్వం విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేస్తాం అనే ప్రకటన చేయగానే వీరితో పాటు వీరి కుటుంబాల్లో ఆనందం నెలకొంది. కానీ ప్రభుత్వం కొందరికి మాత్రమే రెగ్యులర్ చేసి వీరిని వదలివేయడంతో ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు కార్మికులు, మీటర్ రీడింగ్ కార్మికులు ఉద్యమానికి సిద్ధమయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. కాగా వీరికి వీఎఫ్ కట్ కావడం లేదు.. వీరిని క్రమబద్ధీకరణకు ప్రభుత్వానికి ఆలోచన లేదని తెలుస్తోంది.

ప్రభుత్వానికి కృతజ్ఞతలు



ఏన్నో ఏళ్ల నుంచి ఎదురు చూస్తున్న మా కలను ప్రభుత్వం నేరవేర్చినందుకు కృతజ్ఞతలు. సీనియారిటి ప్రకారం ప్రమోషన్లు కల్పించాలి. విద్యుత్ కార్మికుల భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేయాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించి మృతుడి కుటుంబంలో ఉద్యోగం అవకాశం కల్పించాలి.

- రామ్‌మోహన్, 327, యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కొల్లాపూర్

సంతోషంగా ఉంది



ప్రభుత్వం మమ్మల్ని రెగ్యులర్ చేయడం చాలా సంతోషంగా ఉంది. రుణపడి ఉంటాం. విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కమిటీలు వేయాలి. రెగ్యులర్ చేసేందుకు కృషి చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం.

- పాష, ఆపరేటర్, కొల్లాపూర్ సబ్‌స్టేషన్

పోరాటాల ఫలితమే



పోరాటాలకు ఫలితం దక్కింది. స్వీపర్ల నుంచి కంప్యూటర్ ఆపరేటర్ల దాకా కార్మికులను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేసింది. ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతులు, మీటర్ రీడింగ్ కార్మికుల కోసం భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతాం. ప్రస్తుతం రూ.10వేల నుంచి గ్రేడ్ వారీగా జీతం పెరగనుంది.

- కె.శీనయ్య, యూఈఈయూ హెచ్ - 1829 యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు

నిరుద్యోగుల పట్ల చిన్నచూపు తగదు

- తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజునేత

లీడర్ వాయిస్



తాడూరు: నిరుద్యోగుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదని తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి రాజునేత అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల వంటి వాటిపై తెలంగాణ రాష్ట్రం ఉద్యమం సాగిందని, స్వరాష్ట్రాన్ని చేజిక్కించుకున్న తర్వాత నాయకులు నిరుద్యోగులకు మొండిచేయి చూపారన్నారు. రాబోయే రోజుల్లో దీనికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర సాధనలో ఎందరో విద్యార్థులు అమర వీరులయ్యారని, వారి ఆత్మకు శాంతి చేకూరాలంటే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇంటికొక ఉద్యోగమిస్తామని ఎన్నికల ముందు హామీఇచ్చి, నేడు ఊరికొక ఉద్యోగం ఇచ్చే పరిస్థితి లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేసి ఖాళీలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఆపద మొక్కుల వాడు పెనిమిళ్ల వెంకన్న





ఆలయంలోని మూల విరాట్

అచ్చంపేట: ఉప్పునుంతల మండలం పెనిమిళ్ల గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆపద మొక్కులవాడిగా ఖ్యాతినొందాడు. గ్రామస్థులు ఏ కార్యం తలపెట్టినా ఆలయంలో స్వామివారికి ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తే ఇక తిరుగు ఉండదని నమ్ముతారు. గతంలో ఈ గ్రామం దుందుభి నది సమీపంలో ఉండేది. పూర్వం అధిక వర్షాలతో గ్రామం తరచూ ముంపునకు గురవుతుండేది. 200 సంవత్సరాల క్రితం ఊరిని ఖాళీ చేసిన జనం ప్రస్తుతం ఉన్న ప్రాంతంలో నివాసాలు ఏర్పరచ్చుకున్నారు. మొదట చెన్నకేశవస్వామి ఆలయాన్ని నిర్మించి జాతరను నిర్వహించే వారు. రథోత్సవం సమయంలో ఒక బాలుడు రథం కిందపడి చనిపోవడంతో ఉత్సవాలను నిలిపివేశారు. తదనంతరం గ్రామంలో ఆంజనేయ ఆలయం వెలిసింది. ఇందులో ఈశ్వరుడు, వెంకటేశ్వరాలయాన్ని కూడా నిర్మించారు. నాటి నుంచి పర్వదినాల సమయంలో ఎన్నో కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం: భద్రాచలంలో సీతారాముల కల్యాణం ఏవిధంగా చేస్తారో అదే రీతిన పెనిమిళ్ల వెంకటేశ్వర స్వామివారికి పచ్చని పందిళ్ల మధ్య ఉత్సవాలను కనుల పండువగా నిర్వహిస్తారు. భక్తులకు అన్నదానం, రాత్రి భజన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు.

ఆలయ నిర్మాణం జరిగి 50 ఏళ్లు దాటింది

గ్రామంలో ఆంజనేయ ఆలయం, శివాలయం నిర్మించి 50 ఏళ్ళు అయ్యింది. విద్యుత్ ఏఈగా పనిచేసిన వెంకట్‌రెడ్డి సొంత ఖర్చుతో వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు. ఇక్కడ ఏటా సీతారాముల కల్యాణం, ఏకాదశి ప్రత్యేక పూజలు, వినాయక చవితి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తారు.

- పూజారి విష్ణుమూర్తి



ఆలయంలోని శివలింగం

బొల్లిగట్టును..కొల్లగొట్టొద్దు

- నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు
- వాస్తవాలను దాచారంటున్న గ్రామస్థులు
- స్థానికుల అభ్యంతరాలు బేఖాతరు
- తవ్వకాల కోసం కొనసాగుతున్న ఏర్పాట్లు
- పురాతన కట్టడాలకు పొంచి ఉన్న ముప్పు
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో రైతులు, మత్స్య కార్మికుల ఆందోళన

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సింగవట్నం సమీపంలో జరుగుతున్న మైనింగ్ తవ్వకాల అంశం క్రమంగా వివాదాస్పదమవుతోంది. చారిత్రక కట్టడాలు, పురాతన ఆలయాలున్న ప్రాంతంలో చలువరాయి తవ్వకాలకు గుడ్డిగా అనుమతులివ్వడంపై ప్రజలు, పర్యావరణ ప్రేమికుల్లో అసంతృప్తి, ఆందోళన వ్యక్తమవుతున్నాయి. మైనింగ్ తవ్వకాలకు అనుమతులిచ్చే ముందే క్షుణ్ణంగా అధ్యయనం చేయాల్సిన అధికారులు అలక్ష్యంగా వ్యవహరించారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. వివిధ రకాల ఒత్తిళ్లు, ఇతరత్రా ప్రయోజనాల కోసం తమ గ్రామ ఉనికిని ప్రశ్నార్థకంగా మార్చేస్తున్నారంటూ సింగోటం వాసుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ వివిధ రూపాల్లో ఆందోళనలు చేసి, అధికారులకు వినతి పత్రాలు అందించినా ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదు. దీంతో ప్రజలు ఆందోళనను ఉధృతం చేసే దిశగా అడుగులు వేస్తున్నారు.

నిబంధనలకు తిలోదకాలు

బొల్లిగట్టు వద్ద విస్తారంగా ఉన్న చలువరాయిని సిరామిక్ పరిశ్రమలకు ఉపయోగపడ్తుంది. విలువైన ఈ రాయి తవ్వకాలకు సంబంధించి ఇచ్చిన అనుమతుల్లో నిబంధనలకు తిలోదకాలిచ్చినట్లు అవగతమవుతుంది. నాలుగు గ్రామాలకు శివారుగా ఉన్న బొల్లిగట్టు వద్ద 24 హెక్టార్ల గుట్టపై చలువరాయి తవ్వకాలకు ఏడీ మైన్స్ అనుమతినిచ్చారు. సాధారణంగా గనుల తవ్వకాలకు సంబంధించిన అనుమతులు ఐదు హెక్టార్లకు మించితే తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి నుంచి పర్యావరణ అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ ఎటాంటి అనుమతులూ లేకపోయినా తవ్వకాలకు అవసరమైన ఏర్పాట్లు, రోడ్డు నిర్మాణం జోరుగా సాగుతున్నా అధికారులెవరూ నోరుమెదపడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. తవ్వకాలు నిర్వహించే ప్రాంతంలో పురాతన కట్టడాలు, మానవ వనరులకు సంబంధించిన అంశాలు ఉండకూడదని, అవి నాశనమయ్యే పరిస్థితులు కల్పించకూడదని చట్టంలో చాలా స్పష్టంగా ఉంది. అయినా బొల్లిగట్టు విషయంలో మాత్రం ఇందుకు పూర్తిగా విరుద్ధంగా జరిగింది. గట్టు పక్కనే పురాతన లక్ష్మీదేవమ్మ ఆలయం ఉన్నప్పటికీ అధికారులు తమ నివేదికలో ఆ విషయాన్ని పొందుపరచకపోవడంపై గ్రామస్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తవ్వకాలకు వెట్ బ్లాస్టింగ్‌ను మాత్రమే అనుమతించగా, సాధారణ బ్లాస్టింగ్‌లు చేపట్టడం కూడా ప్రమాదకరంగా పరిణమించింది. బొల్లిగట్టు సమీపంలోనే మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకానికి సంబంధించిన సింగోటం శ్రీవారి సముద్రం బ్యాలన్సింగ్ రిజుర్వాయర్ ఉంది. ఇక్కడ తవ్వకాలు జరిపితే శ్రీవారి సముద్రం కట్ట భవితవ్యం ప్రశ్నార్థకంగా మారబోతుంది. కల్వకోల్, ఎన్మన్ బెట్ల, సింగోటం ప్రాంతాల్లో దాదాపు రెండు వేల మత్స్యకారుల కుటుంబాలు చేపల వేటను కొనసాగిస్తు జీవిస్తున్నారు. చలువరాయి తవ్వకాలతో ఏర్పడే కాలుష్యం కారణంగా మత్స్య సంపద దెబ్బతిని తమ జీవనాధారం కోల్పోతామని వారంటున్నారు. సింగోటం శ్రీవారి సముద్రాన్ని కేంద్రంగా చేసుకొని కొల్లాపూర్ ప్రాంతానికి తాగు నీరందించడానికి వివిధ నిర్మాణాలు జరుగుతున్నాయి. తవ్వకాలతో నీటి కాలుష్యం ఏర్పడి ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలున్నాయని కూడా పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు.

మా జీవనోపాధి దెబ్బతింటుంది



అంజి, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు : బొల్లిగట్టుపై మైనింగ్ తవ్వకాలతో శ్రీవారి సముద్రంపై ఆధారపడ్డ సింగోటం, కల్వకోల్, ఎన్మన్ బెట్ల, జవాయిపల్లి గ్రామాలకు చెందిన రెండు వేల మత్స్య కారుల కుటుంబాలు వీధిన పడుతాయి. చెరువులో దాదాపు రెండు కోట్ల వి లువైన సరుకు ఉంది. మైనింగ్ ప్రాంతం చెరువుకు 250 మీట ర్లు దూరంలో ఉన్నట్లు ప్రభుత్వానికి నివేదిక సమర్పించడం చాల అన్యాయం. చేపల వేటనే మా జీవన ఆధారం. మా వృతిని దెబ్బతీయొద్దు.

అనర్థాలకు దారి తీస్తుంది



బాల్‌రెడ్డి, స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు : పవిత్రమైన పుణ్యక్షేత్రం సమీపంలో మైనింగ్ తవ్వకాలు జరపడం కరెక్టు కాదు. మైనింగ్ కోసం కంపెనీ వారు చాలా వాస్తవాలను దాచా రు. రైతుల పంటలు నాశనం కావడమే కాకుండా, ముఖ్య ంగా గుట్టపై వేల సంఖ్యలో సంచరించే నెమళ్ల జీవనం దెబ్బతింటుంది. దీంతో పాటూ చాలా వన్య ప్రాణులు చనిపోతాయి. ప్రజలు రోగాల భారిన పడ్తారు. వెంటనే మైనింగ్ పనులను నిలిపివేయాలి.

పర్యాటకం నాశనం అవుతోంది



శ్రీను, స్థానికుడు: సింగోటం అంటే మంచి పర్యాటక కేంద్రం. పర్యాటక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఓ వైపు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోంది. మరో వైపు పర్యాటక ప్రాంతాన్ని నాశనం చేసేందుకు మైనింగ్‌కు అవకాశం ఇచ్చింది. శ్రీలక్ష్మీ నరసింహా స్వామి ఉనికి కుడా దెబ్బతినడం ఖాయం. వేంటనే మైనింగ్ పనులను నిలిపివేయాలి.

నరసింహస్వామి ఉసురు తాకుతుంది



శ్రీనివాసులు, స్థానికుడు : లక్ష్మీదేవమ్మ గట్టును తవ్వకాలతో అప విత్రంగా చేస్తే నరసింహ స్వామి వారి ఉసురు తాకుతుంది. మైనింగ్ కోసం అబద్ధాలతో ధృవ కంపెనీ ప్రభుత్వా నికి నివేదిక ఇచ్చింది. పురాతనమైన నరసింహస్వామి దేవాలయం కూడా తవ్వకాలకు అతి సమీపంలోనే ఉంది. వెంటనే ఏర్పాట్లను నిలిపేయకపోతే లక్ష్మీనరసింహస్వామి ఉగ్రుడై భరతం పడతాడు.

నేడు బీజేపీ జిల్లా కార్యవర్గ సమావేశం

ఆంధ్రజ్యోతి, నాగర్‌కర్నూల్ : భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం మంగళవారం అచ్చంపేట నియోజకవర్గ కేంద్రంలో సత్యలక్ష్మి గార్డెన్ అండ్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగం శశిధర్‌రెడ్డి, అర్థం రవి, ముగిలి దుర్గాప్రసాద్ సోమవారం తెలిపారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ రాంచందర్‌రావు, కిసాన్ మోర్చ జాతీయ కార్యదర్శి సుగుణాకర్‌రావు, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నాగం జనార్దన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.ఆచారి, రాష్ట్ర అభివృద్ధి కమిటీ చైర్మెన్ వేముల నరేందర్‌రావు, జిల్లా ఇంచార్జి శ్యాంసుందర్‌గౌడ్‌లు హజరవుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఇట్టి సమావేశానికి జిల్లా కమిటీ పదాధికారులు, వివిధ మోర్చల కమిటీలు, ముఖ్య నాయకులు విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ ప్రతిష్ట, విశిష్టత, రాబోయే రోజుల్లో చేయబోయే కార్యక్రమాలున వివరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో బీజేపీని బలమైన శక్తిగా నిర్మిస్తామన్నారు.

మైనింగ్ తవ్వకాలను ఆపాలి

- బొల్లి గట్టు లక్ష్మిదేవమ్మ ఆస్తి
- పెద్ద సంఖ్యలో బొల్లిగట్టుకు తరలివచ్చిన రైతులు, మత్స్య కార్మికులు
- బొల్లి గట్టు వద్ద వంట వార్పుతో నిరసన
- కాంగ్రెస్ పార్టీ తాలుక ఇంచార్జీ బీరం హర్షవర్ధన్ రెడ్డి

సింగోటం(కొల్లాపూర్‌రూరల్): బొల్లిగట్టుపై మైనింగ్ తవ్వకాలను వెంటనే నిలిపి వేయాలని కాంగ్రెస్ పార్టీ తాలుక ఇంచార్జీ బీరం హర్షవర్ధన్ రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. సోమవారం నాడు మండల పరిధిలోని సింగోటం గ్రామ సమీపంలోని బోల్లిగట్టు వద్ద మండల పరిధిలోని ఎన్మన్ బెట్ల, సింగోటం, జవాయిపల్లి, పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున రైతులు, మత్స్యకారులు బొల్లిగట్టు వద్దకు చేరుకోని వంట వార్పుతో నిరసన కా ర్యక్రమం చేపట్టారు. అధిక సంఖ్యంలో రైతులు, మత్స్య కారులు తరలిరావడంతో బొల్లి గట్టుపై జరుగుతున్న మైనింగ్ పనులు నిలిచి పోయాయి. ఎలాంటి సంఘట నలు జరగకుండా పెద్దకొత్తపల్లి ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహిం చారు. ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశి ంచి కాంగ్రెస్ పార్టీ తాలుక ఇంచార్జి బీరం హర ్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బొల్లిగట్టు లక్ష్మి దేవమ్మ ఆస్తి అని దేవత ఆస్తిని కొల్లగొట్టేం దుకు ప్రయత్నం చేస్తే సహించేది లేదన్నారు. వెంటనే బొల్లిగట్టుపై మైనింగ్ తవ్వకాలను నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. మైనింగ్ మూలంగా మత్స్యకార్మికులు, రైతులు, ప్రజలు తీవ్రంగా నష్టపోతారు అన్నారు. చెరువుకు అనుకొని మైనింగ్ పనులు జరుగుతు న్నా యన్నారు. దింతో శ్రీవారి సముద్రంపై ఆధా రప డ్డ నాల్గు గ్రామాల మత్స్య కార్మికుల కుటుం బాలు వీధిన పడుతాయన్నారు. అంతే కాక గట్టు సమీపంలోనే రైతులు మామిడి తోటలను సాగు చేసుకుంటున్నారు అని మైనింగ్ తవ్వకాల వల్ల మామిడి తోటలు నాశనం కావడంతో పాటు రైతుల పంటలు కుడా సర్వనాశనం అవుతాయని వారు విమర్శించారు. ముఖ్యంగా సింగోటం అంటే లక్ష్మి నరసి ంహ్మా స్వామినిలయం అని ఈ ఆలయాన్ని దర్శనం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్రం నుంచి కాక బయటి రాష్ట్రాల నుంచి కుడా అధిక సంఖ్యలో భక్తు లు వస్తుంటారు అని వారు అన్నారు. మైనింగ్ తవ్వ కాల కోసం బ్లాస్టింగ్ చేపడితే గట్టుకు సమీపంలో ఉన్న లక్ష్మిదే వమ్మ గుడి కుడా ప్రమా దం అన్నారు. లక్ష్మినర సింహ్మ స్వామి ఆలయ సముద యా లు పూర్వ వైభంను కోల్పో వడంతో పాటు కళా హీనంగా మిగులుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశా రు. పర్యాటకంగా అభివృద్ధి ఆవు తున్న చోట ఎందకు తవ్వ కాలకు పరిమిషన్లు ఇచ్చారు అని ఆయన ప్రశ్నించారు. ఇంత వ రకు ఏ ప్రభుత్వం కుడా ఇంత వరకు అమ్మా వారి గుట్ట జోలికి రాలేద న్నారు. కానీ టీఆర్ ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చకా సంప దన కోసం పవిత్రమైన గుట్టలను కోల్ల గోడు తున్నా రు అని ఆయ న విమ ర్శిం చారు. ఇంటి దోంగల సహకారం తోనే గుట్టలపై తవ్వకాలు జరుపు తున్నా రు. పనులు నిలిపి వేసే వ రకు ఇక్కడి నుంచి కదిలేది లేదని వారు అన్నారు. దింతో పెద్దకొత్తపలి ఎస్ఐ వెంకటరమణకాంగ్రెస్ పార్టీ తాలుక ఇంచార్జీ బీరం హర్షవర్ధన్ రెడ్డితో మాట్లాడుతూ మూడు రోజుల పాటు గట్టుపై పనులు జరగకుండా చూస్తాం అన్నారు. విచా రణ చేసేందుకు ఉన్నత అధికా రులు కృషి చేస్తున్నట్లు ఆయనవి వరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్ప టంచ్ ఇమ్మిడి శెట్టి వెంకట స్వామి, అఖిల పక్ష పా ర్టీల నా య కులు, గ్రామస్థులు ఇం ద్రమ్మ, బా ల్‌రెడ్డి, లాలీ, శ్రీనివాస్, శ్రీను, రాఘవే ందర్ తో పాటు గంగపుత్ర సంఘ నాయు కు లు పాల్గొ న్నారు.



నిరసనను ఉద్దేశించి మాట్లాడుతూన్న కాంగ్రెస్ పార్టీ తాలుక ఇంచార్జీ బీరం హర్షవర్ధన్ రెడ్డి

రైలు ఢీ కొని వ్యక్తి మృతి


మృతి చెందిన శ్రీను

ఆత్మకూర్: వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలంలోని దేవర్‌పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు సోమవారం రైలు ఢీ కొన్న సంఘటనలో వ్యక్తి మృతి చెందాడు. గ్రామస్థుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కావలికారుడు బోయ శ్రీనివాసులు ప్రమాదవశాత్తు రైలు ఢీకొనడంతో కుడిచెయ్యి విరిగి కాలుకు తీవ్ర గాయాలు కావడంతో తీవ్ర రక్తస్రావం అయి అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను పట్టాలను దాటుతుండగా తిరుపతి నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న రైలు అతివేగంగా ఢీ కొందని పలువురు తెలిపారు. మృతి చెందిన శ్రీనుకు భార్య, ఒక కుమారుడు, ఒక కూతురు ఉంది. స్థానిక సర్పంచు నాగన్న, అన్న కొడుకు కావడంతో పలువురు రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు.

పాముకాటుతో యువకుడు...


మద్దిలేటి (ఫైల్)

మదనాపురం: వనపర్తి జిల్లా మదనాపురం మండల కేంద్రానికి చెందిన వడ్డె మద్దిలేటి(32) అనే యువకుడిని సోమవారం పాము కాటు వేయడంతో మృతి చెందాడు. ఇంట్లో నిద్రిస్తున్న మద్దిలేటిని పాము కాటువేయగానే మేల్కొని దాన్ని చంపేశాడు. కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మహబూబ్‌నగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. మృతుడికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలున్నారు. ఎస్సై కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టర్ నిమిత్తం ఆత్మకూర్ ఆసుపత్రికి తరలించారు.

పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

వనపర్తి వ్యవసాయం: పురుగుల మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. రూరల్ ఎస్సై మశ్చేందర్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు....వనపర్తి మండలం కడుకుంట్ల గ్రామానికి చెందిన గోప్పాపూర్ రామకృష్ణ (55) సోమవారం ఉదయం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగాడు. నోట్లోంచి నురుగు వస్తుండడంతో గమనించి వనపర్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ వెల్లడించారు. అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారని, వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. కాగా మృతునికి భార్య రత్నమ్మ, ముగ్గురు కుమారులు ఉన్నారు.

వర్గీకరణ సాధించే వరకు పోరాటం

- ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గూట విజయ్


రిలే నిరహార దీక్ష చేపట్టిన ఎమ్మార్పీఎస్ నాయకులు

కందనూలు: ఎస్సీ వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆగదని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గూటవిజయ్ అన్నారు. సోమవారం ఆ సంఘం మరియు దాని అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన, రిలేనిరహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7వ తేది వరకు రిలే నిరహార దీక్షలు కొనసాగుతాయని ఆయన అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు కురుక్షేత్ర మహాసభను అడ్డుకున్నా మరోమారు సెప్టెంబర్11వ తేదిన రెండవ కురుక్షేత్ర మహాసభను అమరావతిలో నిర్వహిస్తామన్నారు. చంద్రబాబుకు బుద్ధి వచ్చేంత వరకు కురుక్షేత్ర మహాసభలు నిర్వహిస్తూనే ఉంటామని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా బిజెపి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రదీప్‌కుమార్, కె.వెంకటేష్, పి.శ్రీహరి, భాస్కర్, రాజు, శివ, విజయ్, బంగారు, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ప్రాంతానికి
సాగునీరు అందించడమే లక్ష్యం

- జూపల్లి మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్నారు
- ఆ సమయంలో ఎమ్మెల్యే వంశీచంద్ ఎక్కడ పని చేశారు
- ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అర్బన్: కల్వకుర్తి ప్రాంతానికి సాగునీరు అందించడమే లక్ష్యంగా మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులపై ఒత్తిడి తెచ్చి పనులు యుద్ధ ప్రతిపాదికన చేయిస్తున్నారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. తెలంగాణ ఏర్పాటు కోసం జూపల్లి మంత్రి పదవికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్నారని ఉద్యమ సమయంలో ప్రస్తుత ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి ఎక్కడ ఉన్నాడో ప్రజలందరికి తెలుసని విమర్శించారు. ప్రభుత్వం ఇచ్చిన రూ.3కోట్ల నిధులతో ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి బోర్డు, ఇతర పనులు చేయిస్తున్నారు తప్పా.. ప్రత్యేకమైన అభివృద్ధి నిధులు ఎక్కడ నుంచి తెస్తున్నారో ప్రజలకు తెలపాలని కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. కల్వకుర్తి అభివృద్ధి కోసం సూచనలు ఇస్తూ కలిసొస్తే... అభ్యంతరం లేదని పేర్కొన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడారు. మంత్రి జూపల్లి అభివృద్దే లక్ష్యంగా ఎంచుకొని ముందుకు సాగుతున్నారన్నారు. మంత్రి జూపల్లిని విమర్శించడం ఎమ్మెల్యేకు తగదన్నారు. కేఎల్ఐపై బాధ్యత తీసుకొని పనులు పూర్తి చేయించేందుకు శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉన్న వంశీచంద్‌రెడ్డి కేఎల్ఐపై అప్పట్లో ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన నీవు.. ఈ ప్రాంత అభివృద్ధి కొరకు ఎక్కడ నుంచి నిధులు తెచ్చావో చెప్పాలని కసిరెడ్డి నారాయణ రెడ్డి ప్రశ్నించారు. కల్వకుర్తి ప్రాంతానికి సెప్టెంబర్ చివరి నాటికి సాగునీరు అందితే.. తమ ఉనికి ప్రశ్నార్ధకమవుతుందని విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గ టీఆర్ఎస్ మాజీ ఇన్ చార్జి బాలాజీసింగ్ మాట్లాడుతూ... విలువల కోసం రాజకీయం చేస్తే.. నిన్ను కాంగ్రెస్ పార్టీ ఎందుకు సస్పెండ్ చేసిందని, నీ గెలుపు కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు ఎందుకు దూరమవుతున్నారని ప్రశ్నించారు.

తెలంగాణ ఉద్యమకారులను సమరయోధులుగా గుర్తించాలి

- ప్రజా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ ఇన్నయ్య

గద్వాలఅర్బన్: రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొన్న అర్హులైన వారందరిని సమరయోధులుగా గుర్తించాలని ప్రజా తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గాదెఇన్నయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, యునైటెడ్ ఫోరం ఎంఎస్ఎంఈయూఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక టీఎన్ జీవో భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి గాదె ఇన్నయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యమత్యాగానికి గుర్తింపు లేదనే బాధతో అనేక మంది తీవ్ర మనస్తాపానికి గురయ్యారన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్రాన్ని వ్యతిరేకించిన వారంతా నేడు ప్రభుత్వంలో ఉండి ఉద్యమకారులను బెదిరింపులకు గురి చేస్తూ పెత్తనం చెలాయిస్తున్నారన్నారు. ఆ పరిస్థితిని ప్రజా తెలంగాణ ప్రత్యక్షంగా చూసి సమాచారాన్ని సేకరించి మేధావులతో చర్చించి ఉద్యమం చేపడుతున్నట్లు వివరించారు. 2019లో కొత్త ప్రభుత్వంలో తమ డిమాండ్లను పరిష్కరించుకుంటామన్నారు. పేదరికంలో ఉండి ఇళ్లు లేని వారికి పక్కఇళ్లు, మూడెకరాల భూమి, హెల్త్ కార్డులు ఇవ్వాలని, అలాగే జిల్లా పరిధిలో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణాల్లో రాయితీ ఇవ్వాలన్నారు. జూన్ 15, 2014 శాసనసభలో ప్రకటించినట్లు అఖిల పక్షం ఏర్పాటు చేసి అన్ని దశల తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమకారులకు సంపూర్ణ, సత్వర న్యాయం చేయాలన్నారు. 1996లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిపై కేసులను తక్షణమే కొట్టివేసి ప్రభుత్వమే ఆదుకోవాలని, చివరి దశలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని అర్హులైన ఉద్యమకారుల కుటుంబాలకు రూ.10లక్షలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్రం కోసం పోరాటంలో పాలు పంచుకున్న వారికి రాష్ట్ర సమరయోధులుగా గుర్తింపు పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో కోకన్వీనర్ శ్రీశైలరెడ్డి, గద్వాల మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి, గద్వాల చేనేత సహకార సంఘం అధ్యక్షుడు రామలింగేశ్వరకాంళ్లే, 1969 ఉద్యమకారులు, తదితరులున్నారు.

సమాజంలో గురువు బాధ్యత గొప్పది

- ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్


మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్

పాలెం (బిజినేపల్లి) : సమాజంలో గురుతర బాధ్యత చాలా గొప్పదని ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని పాలెం శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో జిల్లా ఇంటర్ విద్యాధికారి పి.కృష్ణగౌడ్ పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవీవిరమణ పొందిన కృష్ణగౌడ్ దంపతులకు విద్యార్థులు, బంధువులు, రాజకీయ నాయకులు ఘనంగా పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డిలు సంయుక్తంగా మాట్లాడారు. చదువుకు మించిన సంపద లేదని గురువు నేర్పిన బాటలోనే విద్యార్థులు నడిచి ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. గురువే ప్రత్యక్ష దైవమన్నారు. అంకితభావంతో పనిచేసిన వారికి గుర్తింపు లభిస్తుందని, సమాజసేవకు ప్రతి ఒక్కరు పునరంకితులు కావాలని కోరారు. పేదింటిలో పుట్టిన కృష్ణగౌడ్ అంచెలంచెలుగా ఎదుగుతూ జిల్లా ఇంటర్ విద్యాధికారిగా ఎదగడం అభినందనీయమన్నారు. పాలెం కళాశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశానని తెలిపారు. వృత్తిలో అంకితభావం, క్రమశిక్షణ కలిగి ఉండడం ఎంతో ఆదర్శనీయమన్నారు. భావి తరాలకు ఆదర్శంగా నిలిచారని చెప్పారు. విద్యాభిమానుల హృదయాల్లో స్థానం సుస్థిరం చేసుకున్నారన్నారు. శేషజీవితం ఆయురారోగ్యాలతో ప్రశాంత జీవితం గడపాలని కోరారు. కళాశాల అభివృద్ధికి సేవలు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందజేయాలని చెప్పారు. ఆయనచదివిన కళాశాలలోనే ప్రిన్సిపాల్‌గా, జిల్లా విద్యాధికారిగా ఉండడం, ఈ ప్రాంత విద్యాప్రమాణాలు పెంచారన్నారు. విద్యార్థుల్లో అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించేందుకు గురువులు పాటుపడుతున్నారని అన్ని సౌకర్యాలతో విద్యాప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. విద్యాప్రమాణాలు పెంచేందుకు కెజి టు పీజీ విద్య అమలులోకి వస్తుందని, ప్రభుత్వం విద్యాభివృద్ధికి కృషి చేస్తుందనారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో సీఈఓ సురేష్‌కుమార్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రసింగ్, ఎంపిపి రాములు, సర్పంచ్ సుమలత శ్రీనివాస్‌గౌడ్, నర్సింహయ్య, మనుసాని నర్సింహస్వామి గుప్త, రమేష్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాసులు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణయ్య, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ కర్మయ్య, కుర్వ వెంకన్న, ఉప సర్పంచ్ రామకృష్ణలు ఉన్నారు.

చెరువులో విష ప్రయోగం

- లక్షల్లో చేపలు మృతి
- మత్స్యకారుల ఆవేదన
- చెరువును పరిశీలించిన కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్ చార్జి హర్షవర్ధన్ రెడ్డి


చెరువులో మృత్యువాత పడిన చేపలు

కొల్లాపూర్: మండలంలోని సింగోటం గ్రామంలోని దొంగబాలయ్య చెరువులో సోమవారం గుర్తు తెలియని వ్యక్తులు విషప్రయోగం చేయడంతో చెరువులో వున్న చేపలన్నీ మృత్యువాత పడ్డాయని మత్స్య కారులు ఆందోళన వ్యక్తం చేశారు. విష ప్రయోగం చేయడంతో చెరువులో ఐదు లక్షల విలువైన చేపలు చనిపోయాని వారు పేర్కొన్నారు. విషయాన్ని మత్స్యకారుల ద్వారా తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇన్ చార్జీ బీరం హర్షవర్ధన్ రెడ్డి దొంగబాలయ్య చెరువును పరిశీలన చేశారు. చెరువులో విష ప్రయోగం చేసి చేపల మృత్యువాతకు కారణమైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని హర్షవర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. సింగోటం గ్రామ సర్పంచ్ వెంకటస్వామి కూడా చెరువును సందర్శించారు. జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లానని ఆయన మత్స్యకారులకు హామీ ఇచ్చారు.

ఆంధ్రజ్యోతి
కల్వకుర్తి
నాగర్‌కర్నూల్ । మంగళవారం 1 ఆగస్టు 2017

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

కల్వకుర్తిఅర్బన్: పట్టణంలోని పలు దుకాణాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ధర్మేంద్ర సోమవారం తనిఖీలు నిర్వహించారు. వస్తువులు కల్తీ అవుతున్నాయనే ఫిర్యాదులతో దాడులు నిర్వహించి నమూనాలను సేకరించారు. కల్తీ వస్తువులను విక్రయిస్తే చర్యలు తప్పవని దుకాణదారులను హెచ్చరించారు. ఆయన వెంట ఊర్కొండ ఎస్ఐ బాలకృష్ణ ఉన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



పెద్దాపూర్‌లో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

వెల్దండ : మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో సోమవారం 5 లక్షల గ్రామ పంచాయతీ నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం సర్పంచ్ శంకర్‌నాయక్ ప్రారంభించారు. పనులను నాణ్యతగా, త్వరితగతిన చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నెంటరాజు, వార్డు సభ్యులు ప్రసాద్, చెన్నయ్య, యూత్‌కాంగ్రెస్ నాయకులు శేఖర్, వీరారెడ్డి, వెంకట్‌రెడ్డి, రమేష్‌నాయక్ పాల్గొన్నారు

పదవీ విరమణ పొందిన వీఆర్‌వోకు సన్మానం



మురళీధరరావును సన్మానిస్తున్న రెవెన్యూ సిబ్బంది

వెల్దండ : మండలంలోని గుండాల గ్రామంలో వీఆర్‌వోగా పనిచేస్తూ సోమవారం పదవీవిరమణ పొందిన మురళీధరరావును రెవెన్యూ సిబ్బంది ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కల్వకుర్తి ఆర్డీఓ రాజేష్‌కుమార్ హాజరై అధికారులతో కలిసి మురళీధరరావును శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. కార్యక్రమంలో వెల్దండ సీఐ గిరికుమార్‌కల్కోటే, వెల్దండ, కల్వకుర్తి తహసీల్దార్‌లు సైదులు, మంజుల, ఎంఈఓ రాంగోపాల్, డీటీ వెంకట్‌రమణ ఉన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

- ఎంఈఓ శంకర్‌నాయక్



బియ్యాన్ని పరిశీలిస్తున్న ఎంఈఓ శంకర్‌నాయక్

చారకొండ: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఎంఈఓ శంకర్‌నాయక్ ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బియ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం రుద్ర సాంబయ్య, పీఈటీ జంగమ్మ ఉపాధ్యాయుడు నాగార్జునరావు పాల్గొన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

కల్వకుర్తిఅర్బన్ : రైతుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రైతు సంఘం నాయకులు సోమవారం తహసీల్దార్ మంజులకు వినతిపత్రం అందించారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేయాలని, 60 సంవత్సరాలు నిండిన ప్రతి రైతుకు రూ.5వేల పింఛన్లు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీ చేయాలని కోరారు. వినతిపత్రం సమర్పించిన వారిలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుకా బాల్‌రెడ్డి, నాయకులు ఆంజనేయులు, పాండుగౌడ్, పాండుయాదవ్ ఉన్నారు.

వంగూరులో.. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రైతు సంఘం జిల్లా నాయకుడు బి.శివరాములు విమర్శించారు. సోమవారం వంగూరులో డీటీ రావూఫ్‌కు వినతిపత్రం ఇచ్చారు. రైతురుణ మాఫీ వడ్డీలకే సరిపోవడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రమోళి, రమేష్, అఖిలేష్ శీను పాల్గొన్నారు.

ఉచిత విద్యకు ప్రభుత్వం కట్టుబడింది

- మంత్రి జూపల్లి కృష్ణారావు
- మార్చాలలో అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం



మార్చాలలో అంగన్‌వాడీ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జూపల్లి

కల్వకుర్తి రూరల్: కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పంచాయతీరాజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. మండలంలోని మార్చాల గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు. అలాగే అనంతరం గ్రామంలో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా టీఆర్ఎస్ గ్రామ నాయకులు మంత్రికి శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో మార్చాల సర్పంచ్ కృష్ణయ్య, కౌన్సిలర్ ఆనంద్‌కుమార్, పార్టీ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, బాలయ్య పాల్గొన్నారు.

విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థల పరిశీలన

కల్వకుర్తిఅర్బన్

పట్టణంలో ప్రత్యేక సబ్‌స్టేషన్ ఏర్పాటుకు సోమవారం నగర పంచాయతీ చైర్మన్ రాచోటి శ్రీశైలం స్థలాన్ని పరిశీలించారు. కోల్ బావి సమీపంలోని నగర పంచాయతీ స్థలం సబ్‌స్టేషన్ నిర్మించేందుకు అనువుగా ఉందని గుర్తించారు. చైర్మన్ వెంట వైస్‌చైర్మన్ ఎండీ. షాహేద్, ఏడీఈ శ్రీనివాసులు, ఏఈ శ్రీనివాస్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు ఉన్నారు.



సబ్‌స్టేషన్‌కు స్థలాన్ని పరిశీలిస్తున్న చైర్మన్ శ్రీశైలం

డిమాండ్లు నెరవేర్చే వరకు పోరు

- సూర్యలత స్పిన్నింగ్ మిల్లు మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు సూర్యప్రకాష్

కల్వకుర్తి రూరల్: కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటాన్ని ఆపబోమని సూర్యలత స్పిన్నింగ్ మిల్ మజ్దూర్ సంఘ్ అధ్యక్షుడు సూర్యప్రకాష్ అన్నారు. మండలంలోని మార్చాలలో మిల్ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్షలు 21వ రోజు కొనసాగాయి. సూర్యప్రకాష్ మాట్లాడుతూ మిల్లు ఎదుట గత 21 రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్నా యాజమాన్యం పట్టించుకోకపోవటం శోచనీయం అన్నారు. ఉద్యమాన్ని ఉధ్రుతం చేస్తామన్నారు. సోమవారం దీక్షలో మహిళా కార్మికులు అన సూయమ్మ, మైబు, లక్ష్మి, పద్మ, నర్సమ్మ, శంకరమ్మ, శ్రీను, ఆదికాంత్, జగనాథ్, రతన్‌కుమార్ మాలిక్, బలిశెట్టి, అలివేలు కూర్చున్నారు.



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కార్మికులు

అస్తవ్యస్తంగా పారిశుధ్యం

చారకొండ: మండల కేంద్రంలో పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారింది. కల్వకుర్తి-చారకొండ ప్రధాన రహదారి బ్రిడ్జి పక్కన గుర్తు తెలియని వ్యక్తులు నిత్యం చెత్తను డంపింగ్ చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి వెంట రాత్రి సమయంలో కోళ్ల వ్యర్థాలు, చేపల వ్యర్థాలు, కాగితాలు, ప్లాస్టిక్ కవర్లను పారేస్తున్నారని, నియంత్రించాల్సిన పంచాయతీ అధికారులు మిన్నకున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు గాలికి రోడ్లపైకి రావడంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రోడ్లపై చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



చారకొండలో బ్రిడ్జి పక్కన డంప్ చేసిన చెత్త

సినిమా గైడ్



పార్థసారథి	- దండుపాళ్యం
అశోక	- ఫిదా
నేషనల్	- వైశాఖం

వెల్దండ అధికారులు

గిరికుమార్ కల్కోటే - సీఐ - 9848996048
సైదులు - తహసీల్దార్ - 9000101462
ముత్యాల రామ్మూర్తి - ఎస్ఐ - 9440900907
వెంకటేశ్వరరావు - ఎంపీడీఓ - 8008901027
మంజుల - వ్యవసాయాధికారిణి - 7288894317
రాములు - ఏపీఎం - - 8790990686
అమర్‌సింగ్ - ట్రాన్స్‌కో ఏఈ - 9440813451
చంద్రశేఖర్ - ఏఈ పీఆర్ - 9490502030

మోటార్ సైకిల్ చోరీ

ఊర్కొండ: రెండ్రోజుల క్రితం మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన రాఘవేందర్‌గౌడ్ మోటార్ సైకిల్ చోరీకి గురైందని ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. గత శనివారం రాఘవేందర్‌గౌడ్ దేవాలయానికి వెళ్లి వచ్చేసరికి ఇంటి వద్ద నిలిపిన మోటార్ సైకిల్ కనిపించడం లేదు. బాధితుడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

వెల్దండ: మండలంలోని కొట్రగేట్ సమీపంలో ఆదివారం రాత్రి వెల్దండ ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి పోలీసు సిబ్బందితో కలిసి డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ముగ్గురిపై కేసులు నమోదు చేశారు.

ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

- ఏబీవీపీ నాయకుల వినతి

కల్వకుర్తిఅర్బన్: సమయపాలన పాటించని ప్రైవేట్ పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని సోమవారం కల్వకుర్తి ఎంఈఓ ఆర్.బాసు నాయక్‌కు ఏబీవీపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ ఆదేశాలను ఏ మాత్రం పాటించడం లేదని పేర్కొన్నారు. విద్యార్థుల బ్యాగుల బరువును తగ్గించడంలేదని, ఉదయం 8 గంటలకు, సాయంత్రం 6 గంటల వరకు పాఠశాలలు కొనసాగుతున్నాయని ఫిర్యాదు చేశారు. ఎంఈఓ స్పందిస్తూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.30 గంటల మధ్యలోనే పాఠశాలను కొనసాగించాలని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రజావాణికి దరఖాస్తులు నిల్

చారకొండ: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి ఒక్క దరఖాస్తు కూడా రాలేదని డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ప్రజలు నేరుగా వచ్చి తమ సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే వాటిని పరిశీలించి పరిష్కారిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పోచయ్య, అధికారులు మౌనిక, నాజి పాల్గొన్నారు.

8న భ్రమరాంబ బోనాలు

అచ్చంపేట: పట్టణంలోని భ్రమరాంబ ఆలయం నుంచి ఆగష్టు 8న బోనాల ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ నల్లపు శ్రీను, ప్రధాన కార్యదర్శి గౌరీశంకర్‌తో పాటు ప్రచార కార్యదర్శి నరేష్‌లు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సాయంత్రం అమ్మవారి ఆలయం నుంచి బోనాలు ఊరేగింపుగా ఉట్లకోనేరు. లింగాల రోడ్డు, ప్రధాన రహదారిపై సాయిరాం థియేటర్ సమీపంలోని పోచమ్మ అమ్మవారి వరకు బోనాల ర్యాలీ ఉంటుందని వారుతెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున బోనాల ఉత్సవాలలో పాల్గొనాలని కోరారు.

సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి

- మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు

లింగాల: సమస్యలను పరిష్కరించడం కోసమే ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీపీఓ, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ప్రజావాణిలో ఆయన మాట్లాడుతూ ప్రజావాణికి ఫిర్యాదు అందిన వెంటనే పరిశీలించి సమస్యలను అక్కడే పరిష్కారం అయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో వివిధ సమస్యలకు సంబంధించి 4 ధరఖాస్తులు వచ్చినట్లు డిటీ శరబంద్ తెలిపారు. ఎంపీడీఓ వెంకటప్రసాద్, ఏఓ నాగార్జునరెడ్డి, ఎంఈఓ పాండు, ఐసీడీఎస్ సీడీపీఓ లక్ష్మీ, సూపర్‌వైజర్‌లు నాగేశ్వరీ, పుష్ప, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాముకాటుకు ఎద్దు మృతి

లింగాల: మండల పరిధిలోని అవసలికుంట గ్రామానికి చెందిన బండి ఉస్సేన్ అనే రైతుకు చెందిన ఎద్దు ఆదివారం రాత్రి పాము కాటుకు గురై మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం మేత కోసం వ్యవసాయ పొలానికి వెళ్ళిన కాడెద్దు పాము కాటుకు గురికావడంతో అక్కడే మృతి చెందిందని తెలిపారు. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. 40 వేలు ఉంటుందని బాధితుడు తెలిపారు.

విద్యార్థులకు సన్మానం



విద్యార్థులకు నగదు బహుమతిని అందజేస్తున్న క్లబ్ సభ్యులు

లింగాల: 2016-17 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలలో టాపర్లుగా నిలిచిన 5 మంది విద్యార్థులకు సోమవారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ పదవ తరగతిలో మంచి గ్రేడ్‌ను సాధించిన విద్యార్థులకు ప్రోత్సహించేందుకు గాను తమ సంస్థ ఒక్కో విద్యార్థికి రూ. 1116లు నగదు బహుమతి అందజేశామని తెలిపారు. విద్యార్థుల విజయానికి తోడ్పాటు అందించిన హెచ్‌ఎంలు చెన్నయ్య, తాహెర్ పాష, పద్మజ్యోతిలను శాలువాలతో సత్కరించారు. మాజీ జడ్పీటీసీ సరస్వతీ, ఎంఈఓ పాండు, సంస్థ వ్యవస్థాపకులు మాస రాఘవేందర్, నాగర్‌కర్నూల్ జిల్లా సెక్రెటరీ అనంతస్వామి, అచ్చంపేట డివిజన్ సెక్రెటరీ సాజిద్ తదితరులు ఉన్నారు.

గిరిజన ఉద్యోగ సంఘం సభ్యత్వ నమోదు

అచ్చంపేట: గిరిజన ఉద్యోగ సంఘం అధ్యక్షుడు ఎం. మోతిరాం, ప్రధాన కార్యదర్శి హాతిరాం నాయకత్వంలో సోమవారం అచ్చంపేట డివిజన్ పరిధిలోని లింగాల, బల్మూర్ మండలాలలో పర్యటించి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. సంఘం అభివృద్ధికి ప్రతి గిరిజన ఉద్యోగి సహాయ సహకారాలు అందించాలని కోరారు.

సమయానుకూలంగా బస్సులు నడపాలి

అచ్చంపేట: నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులను నడపాలని కోరుతూ డిపో ఇంచార్జీ భరత్‌కు వినతి పత్రం అందజేసినట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు వర్ధం సైదులు సోమవారం తెలిపారు.

గురుకుల పాఠశాల తనిఖీ

అమ్రాబాద్: మన్ననూర్‌లోని గురుకుల పాఠశాలలో మతమార్పిడిలు జరుగుతున్న సమాచారంతో ఎన్ఎస్‌సీఆర్ఈఎస్ ఆధ్వర్యంలో సోమవారం సందర్శించడం జరిగిందని జిల్లా కన్వీనర్ కస్నా వెంకటస్వామి అన్నారు. పాఠశాల తరగతి గదులను సందర్శించి సమాచారం తెలుసుకున్నారు. పాఠశాలలో అధ్యాపకులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు మల్లేష్, శ్రీకాంత్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

ఇదెక్కడి న్యాయం..?

- స్థానికేతరులకు శాశ్వత ఉద్యోగాలు
- వాస్తవాలు మాట్లాడితే విధుల నుంచి తొలగింపు
- డబ్బులు ఇవ్వనందుకే దరఖాస్తులు పంపలేదు

నిరుద్యోగుల ఆవేదన



జెన్‌కో విద్యుత్ సౌధం

దోమలపెంట: నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలం ఈగల పెంటలో గల శ్రీశైలం రెండవ భూగర్భ జల విద్యుత్ కేంద్రంలో 148 మంది కాంట్రాక్టు కార్మికులకు శాశ్వత ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసినప్పటికి ఇందులో 68 మంది స్థానికేతరులకు శాశ్వత ఉద్యోగులుగా మారనున్నారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం తెలంగాణ ప్రాంతంలో వివిధ శాఖలలో పనిచేస్తున్నస్థానిక వాసులకు ప్రభుత్వం పంపించినప్పటికీ ప్రస్తుతని యామకాలలో మరల వారికే పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించడంలో ఆంతర్యం ఏమిటని పలువురు చర్చించుకుంటున్నారు. ఇదంతా అధికారులకు, నాయకులకు తెలిసినా అన మర్తతతో ఈ ప్రాంత నిరుద్యోగుల ఉద్యోగ ఉపాధి కోల్పోవడానికి ఇదే ప్రధాన కారణమని యువత ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.స్థానికులకు ఉద్యోగాలు కల్పించాలని జెన్‌కో సీఈ కార్యాలయం ముందు కొంత మంది యువకులు, నిరుద్యోగులు ఆందోళన చేయడంతో 2 రోజుల పాటు ఈ నియామక పత్రాలు అందజేత వాయిదా పడినప్పటికీ యథావిధిగా ఉద్యోగ క్రమ బద్ధీకరణ మాత్రం ఏ అధికారి గాని నాయకులు గాని ఆపలేక పోవడం శోచనీయమని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి తెలంగాణ ప్రాంతంలో ఆంధ్ర ఉద్యోగుల నియామకంతో జరుగుతున్న అన్యాయాన్ని తెలంగాణ స్థానిక యువతకు మేలు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

అమ్మ చనిపోయింది ఉద్యోగం ఇవ్వలేదు : మూడావత్ మహేష్



మాది దోమలపెంట గ్రామం. మా అమ్మ మూడావత్ చాంది. 4 సంవత్సరాల క్రితం జెన్‌కో కార్యాలయంలో స్వీపర్‌గా పనిచేస్తూ చనిపోయింది. అప్పటికే ఆమె 8 సంవత్సరాల పాటు విధులు నిర్వహించింది. మా అమ్మ మాదిరిగానే చనిపోయిన వారి పిల్లలకు ఉద్యోగంలోకి తీసుకున్నారు. అధికారులు, యూనియన్ నాయకులకు డబ్బులు ఇవ్వనందుకే నన్ను ఉద్యోగంలోకి తీసుకోలేదు.

న్యాయం అడిగినందుకే తొలగించారు: ఎడ్ల శేఖర్



నేను గత 5 సంవత్సరాలుగా శ్రీశైలం భూగర్భ జలవిద్యుత్ కేంద్రం పరిధిలో పంప్ ఆపరేటర్‌గా పనిచేశాను. జెన్‌కోలో ఉద్యోగుల నియామకాల దరఖాస్తులు అక్రమాలు జరుగుతున్న విషయాన్ని అధికారులు, యూనియన్ నాయకులను ప్రశ్నిస్తే తనను ఎటువంటి కారణం లేకుండానే విధుల నుంచి తొలగించి ఉపాధి లేకుండా చేశారు. మాకు ఉద్యోగ ఉపాధి కల్పించాలి.

డబ్బులు ఇవ్వనందుకే ధరఖాస్తులు పంపలేదు



బాస మధు

నీటి సరఫరా విభాగంలో పంప్ మెకానిక్‌గా 4 సంవత్సరాలుగా పనిచేస్తున్నాను. పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వం నుంచి ధరఖాస్తులు తీసుకోవాలని అధికారులకు అందిన ఆదేశాల మేరకు మేము ధరఖాస్తులు చేసుకున్నా డబ్బులు ఇవ్వనందుకు ఎటువంటి కారణం లేకుండానే ఉద్యోగం నుంచి తొలగించడంతో నా కుటుంబం రోడ్డున పడింది. అందరి మాదిరిగానే మాకు పర్మినెంట్ ఉద్యోగం కల్పించాలి.

సమస్యలను పరిష్కరించాలి

అమ్రాబాద్: మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని ఎన్ఎస్‌యూఐ తాలుకా అధ్యక్షుడు సంతోష్ అన్నారు. ఆయన మండల కేంద్రంలోని జూనియర్ కళాశాలను సోమవారం సందర్శించి విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్ఎస్‌యూఐ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ప్రధాన కార్యదర్శి రేణు, నవీన, కవితలను ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు అవుట వెంకటేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, వెంకటేష్, అజ్జు, లింగం తదితరులు ఉన్నారు.

రేపు ఉమామహేశ్వర పాలక మండలి ప్రమాణ స్వీకారం

అచ్చంపేట: జిల్లాలోని ప్రసిద్ది గాంచిన శ్రీ ఉమామహేశ్వర క్షేత్ర పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సవం ఆగష్టు 2న క్షేత్రంలోని భోగమహేశ్వరంలో నిర్వహిస్తున్నట్లు నూతనంగా ఎన్నుకోబడుతున్న చైర్మన్ కందూరి సుధాకర్ సోమవారం ఒకప్రకటనలో తెలిపారు. ఆలయ చైర్మన్‌తో పాటు కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు ఆయన వివరించారు. జనవరి కంటే ముందే పాలక మండలిని ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రకటించి ఆలయ అభివృద్ధికి చేయూ తనిస్తు వస్తున్నారు. పూర్తి స్థాయి నియామకం బుధవారం నుంచి జరగనున్నట్లు తెలిపారు.

కాగితం పరిశ్రమ ఏర్పాటు చేయండి

అమ్రాబాద్: నల్లమల అటవీ ప్రాంతంలో కలప సమృద్ధిగా దొరుకుతుందని అందుకు నల్లమల ప్రాంతంలో కాగితం పరిశ్రమ ఏర్పాటు చేయాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి పెర్మల గోపాల్ అన్నారు. ఆయన సోమవారం అమ్రాబాద్ మండలం మన్ననూర్ గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ నల్లమల అటవీ ప్రాంతంలో వెదురుతో పాటు అన్ని మౌలిక వసతులు పుష్కలంగా ఉన్నాయని, గతంలో ఎంతో మంది కాగితం పరిశ్రమకు హామీ ఇచ్చినప్పటికి నెరవేరలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయితే కాగితం పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఎన్నికల ముందు హామీలు ఉన్నాయని, 3 సంవత్సరాలు దాటినా తెలంగాణ ప్రభుత్వం కాగితం పరిశ్రమ గురించి పట్టించుకోవడం లేదని ఆయన ఈ సందర్భంగా విమర్శించారు. ఈ ప్రాంతంలో ఎంతో మంది నిరుద్యోగ యువతి యువకులు ఉన్నారని, తెలంగాణ ప్రభుత్వం స్పందించి పరిశ్రమలు ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

- జిల్లా మలేరియా ఉప అధికారి అశోక్ ప్రసాద్

అమ్రాబాద్: పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని రోగాలు రాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత తమపై ఎంతైనా ఉందని జిల్లా మలేరియా ఉప అధికారి అశోక్ ప్రసాద్ అన్నారు. ఆయన అమ్రాబాద్‌మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహాలలో విద్యాలయాలలో డీడీటి పౌడర్ పిచికారి చేసి పరిసరాలు శుభ్రంగా ఉంచుకునే విధంగా విద్యార్థులకు, సిబ్బందికి పలుసలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సినిమా గైడ్



శ్రీసత్యలక్ష్మి: ఫిదా
శ్రీసాయిరాం: గౌతమ్‌నంద

గ్యాస్ సమాచారం

శ్రీ లక్ష్మీప్రసన్న గ్యాస్ ఏజెన్సీ
భారత్ గ్యాస్ అచ్చంపేట.
ఫోన్ : 9441783722
30వ తేదిన బుక్ చేసుకున్న వారికి 31న సిలిండర్లు పంపిణీ చేస్తారు.

ఇంటర్వ్యూ

ఎంపీటీసీ నిధులు కేటాయించాలి

- ఎంపీటీసీ భూపాల్‌రావు



ఉప్పునుంతల: సర్పంచ్‌లకు నిధులు కేటాయించినట్లుగానే ఎంపీటీసీలకు నిధులు కేటాయిస్తే గ్రామాభివృద్ధి సాధ్యపడుతుందని మర్రిపల్లి, ఉప్పరిపల్లి ఎంపీటీసీ భూపాల్‌రావు అన్నారు. ఆయనసోమవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

మౌలిక సదుపాయాలున్నాయా ?

మర్రిపల్లిలో కొన్ని కాలనీలలో సీసీ రోడ్లు నిర్మించాల్సి ఉంది. ఉప్పరిపల్లిలో తాగునీటికి ఇబ్బంది ఉంది.

మీ గ్రామాలకు బస్సు సౌకర్యం ఉందా ?

మా గ్రామాలకు బస్సు సౌకర్యం కేవలం ఉదయం, సాయంత్రం ఉంది. అది కూడా పాఠశాల పనిచేసిన రోజులలోనే అడపాదడపా నడపడంతో కొంత మంది విద్యార్థులు బడిమానివేసే పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వస్తుంది.

మర్రిపల్లి నుంచి గట్టుతుమ్మన్ రోడ్డును బీటీగా మార్చేందుకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

ఎమ్మెల్యే చొరవతో బీటీ రోడ్డుకు ప్రతిపాదనలు పంపాం.

మీ గ్రామాలలో అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలల పనితీరు ఎలా ఉంది ?

ఉప్పరిపల్లిలో అంగన్‌వాడీ కేంద్రానికి టీచర్ లేక సంవత్సరం గడుస్తుంది. మర్రిపల్లిలో ప్రభుత్వ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది.

వాటర్ గ్రిడ్ పనులు జరుగుతున్నాయా ?

ఇంకా వాటర్ గ్రిడ్ పనులు ప్రారంభం కాలేదు.

ఏకోపాధ్యాయులకు శిక్షణ

అచ్చంపేట: విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జనహిత ఉపాధ్యాయులకు పట్టణంలోని వనవాసి సేవా ప్రకల్ప వసతి గృహంలో గత రెండు రోజులుగా శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మొత్తం 100 మంది ఆచార్య మాతాజీలు ఈ శిక్షణలో పాల్గొంటున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.



మిథునరాశి:(మే21-జూన్21): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితుల ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాల తీసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరుతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జనసంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి. ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

మాటకు కట్టుబడతాం

- కేఎల్ఐని పూర్తి చేసి సెప్టెంబర్ నాటికి కల్వకుర్తికి సాగునీరందిస్తాం...
- ముగ్గురు సీఎంలు చేయలేని పనిని మూడేళ్లలో కేసీఆర్ చేసిచూపుతున్నారు..
- మంత్రి జూపల్లి కృష్ణారావు



అధికారులకు సూచనలిస్తున్న మంత్రి జూపల్లి

కల్వకుర్తి అర్బన్ /మిడ్జిల్: ఉద్యమ స్ఫూర్తితో కేఎల్ఐని సెప్టెంబర్-2017 నాటికి పూర్తి చేసి కల్వకుర్తికి సాగునీరందిస్తామని రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడే ప్రభుత్వం మాదని పేర్కొన్నారు. ముగ్గురు సీఎంలు చేయలేని పనులను.. మూడేళ్లలో సీఎం కేసీఆర్ చేసి చూపిస్తున్నారన్నారు. కేఎల్ఐ పనులను తిమ్మరాశిపల్లి నుంచి మొదలుకొని అవాంఛ బ్రిడ్జి నిర్మాణం వరకు ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి మంత్రి జూపల్లి పరిశీలించారు. పురోగతిని క్షేత్రస్థాయిలో చూసి సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు యుద్ధ ప్రతిపాదికన పనులు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఆగస్టు 15నాటికి పనులు పూర్తయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 8లక్షల ఎకరాలకు సాగునీరందిస్తామన్నారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని 27ఏళ్లగా సాగిదీస్తూ వస్తున్నారని, మూడేళ్ల తెలంగాణ పాలనలో పూర్తి చేయించి కల్వకుర్తికి సాగునీరు తీసుకొస్తున్న ఘనత తమదేనన్నారు. రైతుల పొలాలకు సాగునీరందితే తమ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని, పీఠాలు కదులుతాయని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. పాలమూరు-రంగారెడ్డిని మూడేళ్లలో పూర్తి చేసి 7లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ లక్ష్యమన్నారు.వారివెంట టీఆర్ఎస్ మాజీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఠాకూర్ బాలాజీసింగ్, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, వైస్ ఎంపీపీ గిరి పర్వతాలుగౌడ్, పలువురు నాయకులు ఉన్నారు.

మూడేళ్లలో చేసి చూపించాం

గత కాంగ్రెస్ ప్రభత్వంలో పదేళ్లుగా చేపట్టని పనులను తాము మూడేళ్ళలో చేసి చూపించామని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నేడు రాష్ట్రంలోని ప్రాజెక్టుల పనులు పూర్తికాలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత కాంగ్రెస్ ముఖ్యమంత్రులు వైస్ రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి, ఇరిగేషన్‌శాఖ మంత్రులు పొన్నాల లక్ష్మయ్య, సుదర్శన్‌రెడ్డిల నిర్లక్ష్యం వల్లే నేడు ఎంజీకేఎల్ఐతో పాటు రాష్ట్రంలోని ప్రాజెక్టుల పనులు ఏ మాత్రం పూర్తి కాలేదని తెలిపారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా మిడ్జిల్ మండలం చిల్వేర్ గ్రామ శివారులోని దుందుభీవాగుపై నిర్మిస్తున్న ఎంజీకేఎల్ఐ అక్విడెక్ట్ పనులను పరిశీలించి అక్కడే ఉన్న అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు. ఇప్పటి వరకు ఏ ఇరిగేషన్ మంత్రి కూడ ప్రాజెక్టుల వద్దకు పనులను పరిశీలించిన పాపాన పోలేదని, నేడు రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు ప్రాజెక్టులను సందర్శించడమే కాకుండా అక్కడే నిద్రిస్తూపనులను వేగవంతం చేయిస్తున్నారన్నారు. మంత్రివెంట ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్ రెడ్డి, నాయకులు బాలాజీసింగ్, ఆనందకుమార్, భూపతిరెడ్డిలతో కేఎల్ఐ అధికారులున్నారు.

బుల్లెట్ కన్నా.. బ్యాలెట్ మిన్న

- 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదుకావాలి
- ఎన్నికల్లో మద్యం, డబ్బును నిరోధించండి
- పార్టీలు మారే నాయకులపై రాజ్యాంగ సవరణ చేయాలి
- ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్

అలంపూర్ : బుల్లెట్ కన్న.. బ్యాలెట్ మిన్న అని రెండు తెలుగు రాష్ట్రాల ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్ అన్నారు. సోమవారం జోగుళాంబగద్వాల జిల్లా అలంపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల సమావేశంలో పాల్గొన్న ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్, కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా ఉపయోగించుకోవాలన్నారు. భారతదేశ ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు 15నుంచి 17సంవత్సరాల వయసున్న విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించాలనే ఆదేశాలతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు. చదువుకునే ప్రతి విద్యార్థి తమ కుటుంబ సభ్యులకు, కాలనీవాసులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని సూచించారు. 2019లో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలు వస్తున్నాయని, 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ సంబంధిత అధికారుల దగ్గర దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎన్నికలలో ఓటు వినియోగించుకునే వారు మద్యం, డబ్బును తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు న మోదు చేసుకోవడానికి గ్రామాల్లో స్థానికత ఉండాలని, భారతదేశ పౌరుడై ఉండాలన్నారు. 2017జనవరి 1 నాటికి 18సంవత్సరాలు నిండి ఉంటే ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఫాం నెం. 6లో పేరు నమోదు చేసుకోవడానికి, ఫాం 7లో మార్పులు, చేర్పులు, ఫాం-8లో ఓటరు పేరుతో పాటు తండ్రి పేరు సరి చేసుకోవడం, ఫాం 8ఏలో నియోజకవర్గంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి మారేటప్పుడు ఉపయోగించుకోవచ్చన్నారు. కొంతమంది విద్యార్థులు అడిగిన ప్రశ్నకు ఎన్నికల కమిషనర్ సమాధానాలు చెప్పారు.

● మొక్కలు నాటిన కమిషనర్, కలెక్టర్

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల కమిషనర్ భన్వర్‌లాల్, కలెక్టర్ రజత్‌కుమార్‌సైనీ మొక్కలు నాటి గ్రామం, పట్టణం, రాష్ట్రం పచ్చగా ఉండాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. ఆర్డీఓ స్వర్ణలత, సర్పంచ్ పిండి జయరాములు, ప్రిన్సిపాల్ హృదయరాజు, తహసీల్దారు మంజుల, ఎంపీడీఓ మల్లికార్జున, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వకుర్తి ఎంపీడీఓ సస్పెన్షన్ కు

మంత్రి జూపల్లి ఆదేశం

కల్వకుర్తిఅర్బన్ : పింఛన్ కు అర్హులుగా ఉన్న వారిని అభయ హస్తంలో ఎందుకు ఉంచారంటూ... రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కల్వకుర్తి ఎంపీడీఓ విశ్వనాథం, ఈఓపీఆర్డీలను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి వచ్చిన మంత్రిని పలువురు వృద్ధులు కలిసి తమకు అభయహస్తంలో పింఛన్ డబ్బులు నెల నెలా రావడం లేదని మొరపెట్టుకు న్నారు. స్పందించిన మంత్రి జూపల్లి 70 ఏళ్ల, 75 ఏళ్ల నిండిన వృద్ధులు, వితంతువులను అభయహస్తంలో ఏ విధంగా ఉంచారు, వారిని రెగ్యులర్ పింఛన్లకు ఎందుకు నమోదు చేయలేదంటూ ఎంపీడీఓ, ఈఓపీఆర్డీలను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయాలని ఆదేశించారు. సంబంధిత డీఆర్‌డీఓ, అధికారులు మార్చాల గ్రామాన్ని సందర్శించి వృద్ధుల వివరాలను నమోదు చేయించాలని సూచించారు. మీ అందరికి ఆగస్టు నుంచే పింఛన్లు అందిస్తామని, సెప్టెంబర్ 1 నుంచి పింఛన్ డబ్బులు తీసుకోవాలని వృద్ధులకు మంత్రి జూపల్లి భరోసా ఇచ్చారు. మంత్రి ఆదేశాలతో సంబంధిత అధికారులు గ్రామంలో అభయహస్తంలో ఉన్న వారికి రెగ్యులర్ పింఛన్ల కోసం వివరాలను సేకరించారు.

మిద్దెపై నుంచి కిందపడ్డ విద్యార్థికి గాయాలు

ధన్వాడ: ఎస్సీ హాస్టల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థి ప్రకాష్ ఆదివారం రాత్రి నిద్ర మబ్బులో హాస్టల్ మిద్దె పైనుంచి కిందపడి తీవ్రంగా గాయపడిన సంఘటన మహబూబ్ నగర్ జిల్లా ధన్వాడలో చోటు చేసుకుంది. నారాయణపేట మండలం పేరపళ్ల పంచాయతీ కొత్తపల్లి తండాకు చెందిన గిరిజన విద్యార్థి ప్రకాష్(12) బాలుర ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. ఆదివారం రాత్రి హాస్టల్ కింది గదుల్లో వాసన, పురుగులు వస్తున్నాయని సహ విద్యార్థులతో కలిసి పై భాగంలో నిద్రించాడు. అర్ధరాత్రి దుప్పటి కప్పుకొని కిందికి దిగుదామని వచ్చి ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. దీంతో విద్యార్థి ఎడమ చెవి, ముక్కునుంచి రక్తం కారింది. సహ విద్యార్థులు ట్యూషన్ మాస్టర్లు నరెందర్, రాజులు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ చంద్రశేఖర్‌కు సమాచారమందించారు. వార్డెన్ వెంటనే చికిత్స నిమిత్తం విద్యార్థిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు విద్యార్థి పరిస్థితి విషమంగా ఉందని చికిత్స నిర్వహించలేదని చేతులెత్తేయడంలో ఎస్‌వీఎస్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షలు నిర్వహించి విద్యార్థి ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం లేదని డాక్టర్లు ధ్రువీకరించినట్లు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ తెలిపారు. ప్రస్తుతం విద్యార్థి ఎస్‌వీఎస్ ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకుల మృతి



యువకుల మృతదేహాలు

కొల్లాపూర్: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సోమశిల గ్రామాన్ని సందర్శించి తిరిగి తమ సొంతూరికి బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు. పెద్దకొత్తపల్లి మండలం చెన్నపురావుపల్లి గ్రామానికి చెందిన గొల్ల సురేష్(25), పరమేష్ (24)లు ఇద్దరు ఆదివారం సోమశిల కృష్ణానది అందాలను తిలకించేందుకు వచ్చారు. రాత్రి 8 గంటల సమయంలో యువకుల కుటుంబ సభ్యులు ఫోన్ చేసి ఎప్పుడొస్తున్నారని అడగ్గా బయలుదేరుతున్నామని చెప్పిన యువకులు ఎంతకీ ఇంటికి చేరకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానంతో పోలీసులను ఆశ్రయించారు. పోలీసు సిబ్బంది సోమశిల నుంచి కొల్లాపూర్ రహదారిలో ఉన్న నల్లమలలో గాలించగా సురేష్, పరమేషల మృతదేహాలు రోడ్డు పక్కన ఉన్న లోయలో పొదల మధ్య కనిపించాయి. ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు నిర్ధారించారు. సురేష్ తండ్రి శివయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ విలేకర్లతో తెలిపారు.

ఎండుతున్న హరితహారం మొక్కలు

కోడేరు: అధికారుల నిర్లక్ష్యం మూలంగా హరితహారం మొక్కలు ఎండు దశకు చేరుకున్నాయి. గ్రామాల్లో మొక్కలు నాటిన అధికారులు వాటికి నీళ్ళు పోయించకపోవడంతో ఎండిపోతున్నాయి. అధికారులు చోరవ తీసుకోని ఉన్న మొక్కలను కాపాడాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. కోడేరులోని పోలీస్ స్టేషన్ ముందు నాటిన మొక్కలు ఎండుతుండంతో అధికారులపై గ్రామస్థులు మండిపడుతున్నారు.



వెంకటేశ్వర: గౌతంనంద
సత్యసాయి : ఫిదా

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాన్స్‌కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

రైతుల రుణాలు మాఫీ చేయాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

కోడేరు: రైతులకు రుణమాఫీ చేయాలని సోమవారం తెలంగాణ రైతుసంఘం జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చిన తర్వాత రైతాంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అప్పులు చేసి పంటలు సాగు చేసుకున్నా రుణమాఫీకి సంబంధించి ఇప్పటివరకు చెల్లించకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రైతుల సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్, నాగేశ్వర్, నరసింహ తదితరులు ఉన్నారు.

ప్రజావాణికి ప్రత్యేక అధికారి గైర్హాజర్

కోడెరు: ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి మండల ప్రత్యేకఅధికారి జనార్ధన్ రావు గైర్హాజరయ్యారు. ఉదయం 11గంటలకు నిర్వహించే ప్రజావాణికి మండలస్థాయి అధికారి నిర్లక్ష్యం మూలంగా ఇష్టానుసారంగా ప్రజావాణిని నిర్వహిస్తున్నారని ఫిర్యాదుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను అధికారులు ఎలాగూ పట్టించుకోరని మండల ప్రత్యేకాధికారికైనా విన్నవించుకుందామంటే ఆయన కూడా గైర్హాజర్ కావడంతో ఎవరితో చెప్పుకోవాలని ప్రశ్నిస్తున్నారు. కాగా సోమవారంనాటి కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్సై, ఎంపీడీవో రాములు పాల్గొని 8ఫిర్యాదులు స్వీకరించారు.

రద్దయిన బస్సును నడపాలంటూ ధర్నా

కోడేరు: రద్దు అయిన బస్సును వెంటనే నడపాలని సోమవారం విద్యార్థులు, గ్రామస్థులు, సర్పంచ్ బాలమణిలు స్థానిక బస్టాండ్ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాలమణి మాట్లాడుతూ కొల్లాపూర్ వయా రాజపూర్ వనపర్తికి ఉదయం ఏడు గంటలకు వెళ్లే బస్సును కొల్లాపూర్ డీఎం రద్దు చేయడంతో కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో డీఎం దృష్టికి తీసుకెళ్లినా లాభం లేదన్నారు. సమస్యను కలెక్టర్‌కు విన్నవించగా స్పందించి బస్సును వేశారని పేర్కొన్నారు. వారం రోజులు నడిపి బంద్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే బస్సును పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బాలనాగయ్య, బుచ్చిరెడ్డి, నాగయ్య, నాగేంద్రం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

పెద్దకొత్తపల్లి: మండల పరిధిలోని పెద్దకారుపాముల గ్రామ శివారులో సోమవారం విద్యుదాఘాతంతో ఓ గెదె మృతి చెందినట్లు బాధితుడు పల్లె మౌనిఈశ్వర్ తెలిపారు. గేదె మేత కోసం గ్రామ సమీపంలోని చెరువు దగ్గరికి తీసుకెళ్లగా అక్కడ విద్యుత్ వైరు తెగిపడి ఉంది. ప్రమాదావశాత్తూ విద్యుత్ వైర్ గేదెకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. గేదె విలువ దాదాపు రూ.50వేలు ఉంటుందని, తనను ఆదుకోవాలని బాధితుడు ప్రభుత్వాన్ని కోరారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి



నినాదాలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పెద్దకొత్తపల్లి: ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కాటపాగ ఉసేన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పెద్దకొత్తపల్లి బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ చేపట్టిన రిలే దీక్షలు సోమవారానికి 9వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే వర్గీకరణ చేపడతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకు లు రాజమౌళి, రామకృష్ణ, కృష్ణయ్య, స్వామి, రాములు, ఉత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నక్కలపల్లిని గ్రామ పంచాయతీ చేయాలి

పెద్దకొత్తపల్లి: మండలంలోని వెన్నచర్ల మజరా నక్కలపల్లిని గ్రామ పంచాయతీగా గుర్తించాలని గ్రామస్థులు సోమవారం తహసీల్దార్‌కు వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీగా లేకపోవడంతో అనేక ఇబ్బందులెదుర్కొంటున్నామన్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితంలేదన్నారు. వెంటనే తమ గ్రామాన్ని గ్రామ పంచాయతీగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.

కరుణించని వరుణుడు

- ఆందోళనలో కర్షకుడు
- గిడసబారుతున్న పైర్లు
- వాన కోసం పూజలు


దేవలతిర్మలాపూర్‌లో ఎండు ముఖం పట్టిన మొక్కజొన్న పైరు

పెద్దకొత్తపల్లి: ఖరీఫ్ సీజన్ లో తొలకరి మురిపించడంతో రైతులు గంపెడా శతో పైర్లు సాగుచేశారు. జూన్ లో వర్షం పడటంతో మొక్కజొన్న, కంది, ఆము దం తదితర పైర్లను సాగు చేశారు. నె లా 15 రోజులు గడుస్తున్నా వరుణుడి జాడ లేకపోవడంతో పైర్లు పెరుగుదల లేక గిడసబారుతున్నాయి. దీంతో పలు గ్రామాల్లో వాన కోసం రైతులు పూజలు చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభ ంలో కురిసిన వర్షాలకు మండలంలో 9200హెక్టార్లలో మొక్కజొన్న, 400హె క్టార్లలో కందులు, 50హెక్టార్లలో ఆముదం, 100హెక్టార్లలో జొన్న సాగు చేశారు. జూన్ లో 70మి.మీ సాధారణ వర్షపాతానికిగాను 77.4 మి.మీ. న మోదైంది. జూలైలో 160మి.మీ సాధారణ వర్షపాతానికి గాను 152.6 మి.మీ నమో దైంది. గత 15రోజుల నుంచి వర్షాల్లేక మొక్కజొన్న గిడసబారుతోంది. దీంతో దిగుబడి శాతం పడిపోయే పరిస్థితి ఉంది. వేల రూపాయలు పెట్టుబడి సాగు చేసిన పంటలు ఎండు మొఖం పడుతుండంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. గతేడాది మొక్కజొన్న రైతులను నష్టపరిచింది. దుక్కి దున్నినప్పుడు నుంచి రైతులకు కష్టాలే. అప్పు చేసి పంటలు సాగు చేసినా చివరకు మిగిలేది అప్పులేనని రైతులు వాపోతున్నారు. గత ఏడాది పంటల కోసం తీసుకున్న అప్పు ఇంకా తీరలేదని ఈ సారి అప్పులు తీరకపోతే ఏంచేయాలో ఆలోచన రావడం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. సక్రమంగా వర్షాలు కురువకపోతే కేఎల్ఐ నీటితోనైనా పంటలు పండించుకోవచ్చన్న రైతుల ఆశ ఆవిరైంది.

రూ.50వేలు అప్పు చేశా



గంపెడాశతో ఖరీఫ్‌లో మొక్కజొన్న సాగు చేయడానికి రూ.50వేలు అప్పు చేసి ఐదెకరాలల్లో సాగు చేశాను. మొదట్లో ఆశాజనకంగా ఉన్నా ప్రస్తుతం వర్షం లేక పంట ఎండుమొఖం పట్టింది. పంట కోసం చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు.

- రాజు, నక్కలపల్లి

ప్రభుత్వం ఆదుకోవాలి



ఖరీఫ్‌లో రైతులు సాగు చేసిన పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయి. దీంతో రైతులు తీవ్ర నష్టాలకు గురిఅవుతున్నారు. రైతులకు పంట ల బీమా పథకం వర్తింపజేసి నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. లేకపోతే అప్పులు పెరిగి మోయలేని భారమవుతాయి.

- జె.కురుమూర్తి

'సోమశిల-సిద్ధేశ్వరం వంతెన నిర్మించాలి'


వినతిపత్రంతో తహసీల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు

కొల్లాపూర్ రూరల్: సోమశిల-సిద్ధేశ్వరం వంతెన నిర్మాణం చేపట్టాలని యువజన కాంగ్రెస్ కొల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కొల్లాపూర్ కమిటీ అధ్యక్షుడు విష్ణువర్ధన్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు రాయలసీమ నుంచి అదిక సంఖ్యలో బంధుత్వం ఉండడంవల్ల నిత్యం రాకపోకలు జరుగుతున్నాయన్నారు. బ్రిడ్జి నిర్మాణం చేపడితే ఈ ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి చెందుతున్నారు. గతంలో సింగోటం జాతరకువస్తూ పుట్టి మునిగి 62 మంది చనిపోయారని గుర్తు చేశారు. 2009 ఫిబ్రవరి 13న సోమశిల-సిద్ధేశ్వరం బ్రిడ్జినిర్మాణం కోసం భూమి పూజ చేసినా ఇంతవరకు పనులు ప్రారంభం కాలేదన్నారు. వెంటనే పనులను చేపట్టాలని వారు డిమాండు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాటం జములయ్య, కిసాన్ సంఘ్ అధ్యక్షుడు వేణుగోపాల్ యాదవ్, నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, సురేందర్‌సింగ్, కేశవ్, సత్యం యాదవ్, బాలు నాయక్, రఫీయొద్దిన్ , కిరణ్, అజ్మద్, నాగరాజు, మజహార్, వెంకటేష్, కిరణ్‌గౌడ్, రామకృష్ణ, యోగేశ్వర గౌడ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళితులను విడదీస్తే ఆందోళన తప్పదు


కొల్లాపూర్: ఎస్సీ వర్గీకరణ పేరుతో దళితులను విడదీస్తే మాలల చైతన్య సమితి ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని మాలల చైతన్య సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మద్దెల రాందాస్ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని అర్‌అండ్‌బీ అతిధి గృహ ఆవరణలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ జాతీయ అంశం అని దీనిపై రాజకీయ పార్టీల ప్రమేయం అనవసరం అన్నారు. 1998లో ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ హన్మంతన్ వ్పతో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకత మొదలైందని ఆయన పేర్కొన్నారు. జాతీయ ఎస్సీ కమిషన్ సిఫార్సులోని 56వ పేజీలో మాలల కంటే మాదిగలే ముందున్నారని, మాదిగ ఉప కులాలకు వృత్తి ఉందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరికి తోడ్పాటు అందిస్తున్నాయని మాలలకు ఎలాంటి కుల వృత్తి లేదని జాతీయ ఎస్సీ కమిషన్ సిఫార్సుల నివేదికలో పేర్కొంటే దానిని గోప్యంగా ఉంచి రాజకీయ పార్టీలు దళితుల మధ్య చిచ్చు పెడుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో నాయకులు మాచిపల్లి రామచందర్, పెంట్లవెల్లి మండల అధ్యక్షుడు ఆవుట ఎర్ర శ్రీనివాసులు, నాయకులు ఆవుట కురుమ్య, సంకే ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మద్దెల రాందాస్

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

- తహసీల్దార్ కృష్ణయ్య



కోడేరు: పీఆర్ఎల్ఐ పథకంలో నిర్వాసితులవుతున్న రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కోడేరు తహసీల్దార్ కృష్ణయ్య సోమవారం ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో తెలిపారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భూ సేకరణ పూర్తి అయిందా..?

తీగలపల్లి గ్రామంలో 729ఎకరాలు ముంపునకు గురికానుంది. 335 ఎకరాలను సేకరించాం. మిగిలిన 339 ఎకరాల భూమిని కూడా రైతులను ఒప్పించి సేకరిస్తాం. అలాగే బవాయిపల్లిలో దాదాపు 80శాతం భూమిని సేకరించాం. మిగతాది సేకరించే పనిలో ఉన్నాం.

పీఆర్ఎల్ నిర్వాసితులకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందిందా....?

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి భూములివ్వడానికి అంగీకరించిన రైతులకు రూ.5.50వేలు చేల్లిచడం జరిగింది. భూములివ్వడానికి అంగీకరించని రైతులకు నష్టపరిహారం రాలేదు. మార్కెట్ రేట్ కంటే అధికంగా ధర చెల్లించడంతో పాటు నిర్వసితులను పూర్తిస్థాయిలో ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్దంచేసింది.

మండలంలో భూ రికార్డుల పరిశీలన ఎలా కోనసాగుతోంది...?

చాలా వేగంగా జరుగుతోంది. ప్రస్తుతం ఖానాపూర్, జనుంపల్లి, ముత్తురెడ్డిపల్లి, తుర్కదిన్నె, బాడుగదిన్నె గ్రామాల్లో భూరికార్డుల పరిశీలన కొనసాగుతోంది. రైతులు

మండలంలో సాదాబైనమాలు దరఖాస్తులు ఎన్ని వచ్చాయి..?

మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల రైతుల నుంచి ఇప్పటి వరకు 1781 వచ్చాయి. వాటిలో 1163 సాదాబైనమాలను పరిష్కరించాం. 618 దరఖాస్తులకు సరైన ఆధారాలు లేకపోవడంతో తిరస్కరించాం.

ఆటోను ఢీకొన్న లారీ ... ఆటో డ్రైవర్‌కు తీవ్రగాయాలు

నాగర్‌కర్నూల్‌క్రైం:ఆటోను లారీ ఢీకొట్టిన సంఘటనలో ఒకరికి తీవ్రగాయాలయ్యాయని ఎస్సై వెంకట్‌రెడ్డి సోమవారం తెలిపారు. వివరాల ప్రకారం కొల్లాపూర్ రోడ్డులోని శ్రీరామధాబా సమీపంలో అతివేగంగా లారీ ఏపి05/ టిడి6657 వచ్చి ఆటో ఏపి22/వై8564ను ఢీకొట్టింది. ఆటో డ్రైవర్ తీవ్రగాయాలయ్యాయనిఎస్సై తెలిపారు. చికిత్సకోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు

సినిమా గైడ్



శ్రీరమణ:	ఫిదా
రామకృష్ణ :	దండుపాళ్యం-2
రవి :	గౌతమ్‌నంద

గ్యాస్ ఏజెన్సీల ఫోన్ నంబర్లు

హెచ్‌పీ గ్యాస్	08540-226218
భారత్ గ్యాస్	08540-224446

కూరగాయల ధరలు

టమాట	54	కాకరకాయ	40
దోసకాయ	14	బీట్‌రూట్	40
వంకాయ	28	చిక్కుడు	40
క్యారెట్	64	బీర్నీస్	60
క్యాబేజీ	20	ఉల్లిగడ్డ	16
బెండకాయ	24	ఆలుగడ్డ	16
పచ్చిమిర్చి	64	క్యాప్సికం	80
బీరకాయ	20	చామగడ	60
గోరుచిక్కుడు	28	మునక్కాయలు	
కీరదోస	80	రూ.10 (2)	
దొండకాయ	28	కాలిఫ్లవర్	30

అధికారుల ఫోన్ నంబర్లు

1.ఈ.శ్రీధర్ - జిల్లా కలెక్టర్ - ఫోన్ నెంబర్ : 9849311811
2. కల్మేశ్వర్ సింగెనవార్ - ఎస్పీ -ఫోన్ నెంబర్ : 8332871100
3. సురేందర్‌కరణ్ - జాయింట్ కలెక్టర్ ఫోన్ నెంబర్ : 9704678030
4. మధుసూదన్ నాయక్ - జిల్లా రెవెన్యూ ఆఫీసర్ - ఫోన్ నెంబర్ : 9100901429
5. కిశోర్ కుమార్ - జిల్లా పరిపాలనాధికారి ఫోన్ నెంబర్ : 9701366694
6. లక్ష్మీనారాయణ - జడ్పీసీఇవో ఫోన్ నెంబర్ : 8008901002

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ నాయకులు

బిజినేపల్లి : ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బిజినేపల్లిలో చేపట్టిన రిలే నిరహార దీక్షలు సోమవారంతో 10వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు దశరథం మాట్లాడుతూ ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఉద్యమాలు చేపట్టిన ప్రభుత్వాలు మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం చొరవ చూపి ఎస్సీ ఎబీసీడీ వర్గీకరణ చేపట్టాలని కోరారు. రాజకీయ నాయకులు ఎస్సీ వర్గీకరణకు మద్దతు పలకాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు గొర్ల వెంకటయ్య, చంద్రశేఖర్, కురుమయ్య, ఎర్ర రాములు, ఊశన్న, మురళీ, శ్రీను, లక్ష్మణ్, సాయిలు, రఘు, స్వామి, మైబు, రాము, నగేష్, అంజి, వెంకటస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి, వీధిదీపాల ఏర్పాటుకోసం ప్రత్యేక చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న నగరపంచాయతీ చైర్మెన్ మోహన్ గౌడ్

కందనూలు : తాగునీటి, వీధిదీపాల ఏర్పాటుకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు నగరపంచాయతీ చైర్మెన్ మోహన్ గౌడ్ అన్నారు. సోమవారం నగరపంచాయతీ సమావేశ మందిరంలో జనరల్‌బాడీ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు వార్డు సభ్యులు తాగునీటి, వీధిదీపాలపై ఎలాంటి చర్యలు తీసకున్నారని పేర్కొనడంతో నగరపంచాయతీ చైర్మెన్ వంగమోహన్ గౌడ్ మాట్లాడుతూ పట్టణాభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. త్రాగునీటి సమస్య, వీధి దీపాల ఏర్పాటుకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన అన్నారు. పట్టణంలో కావల్సిన వీధిదీపాలపై ప్రణాళిక రూపొందించామన్నారు. వీధిదీపాల కోసం లక్ష రూపాయల నిధులతో 120 వీధిదీపాలను కొనుగోలు కోసం నివేదిక రూపొందించినట్లు ఆయన తెలిపారు. ప్రతి వార్డుకు 5సెట్లను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టణంలో 3,500 వీధిదీపాలు అవసరమున్నట్లు అంచనా లు రూపొందించారని ఆయన తెలిపారు. వీటికోసం ప్రత్యేక విద్యుత్ సదుపాయాలను ఏర్పాటు చేయనున్నామన్నారు. నగరపం చాయతీ వైస్ చైర్మెన్ రాంచంద్రారెడ్డి, కమిషనర్ జయంత్ కు మార్‌రెడ్డి,వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, నగరపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

బీజేవైఎం అసెంబ్లీ ఇన్ చార్జిగా సంగిరెడ్డి విజేందర్‌రెడ్డి



కందనూలు: నాగర్‌కర్నూల్ జిల్లా బీజేవైఎం అసెంబ్లీ ఇంచార్జిగా సంగిరెడ్డి విజేం దర్‌రెడ్డి ఎన్నుకున్నట్లు ఆయన సోమ వారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేవైఎంజిల్లా అధ్యక్షుడు ఎస్.అభి లాష్ రెడ్డి అధ్యక్షతన జిల్లా సమావేశం సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అసెంబ్లీ ఇంచార్జిగా విజేందర్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపా రు. తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. బీజేవైఎం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానన్నారు. తనకు నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షుడు శశిధర్‌రెడ్డి, జిల్లా నాయకులు అభిలాష్‌రెడ్డికి కృతజ్ఞ తలు తెలిపారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

●ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి

గుడ్లనర్వ (బిజినేపల్లి): మండలంలోని గుడ్లనర్వలో సోమవారం నాడు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలు నాటారు. పురవీధుల గుండా తిరిగి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మొక్కలు నాటి భవిష్యత్తు తరాల మనుగడకు ఉపయోగపడాలని ప్రతి ఒక్కరు ఇంటి ముందు రెండు మొక్కలు నాటాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మొక్కలు నాటడం ఉద్యమంగా చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామానికి 40 వేల మొక్కలు లక్ష్యమని గ్రామంలో ఉన్న గ్రీన్ బ్రిగ్రేడియర్ భాగస్వామ్యంతో అందరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, దేశం గర్వించే విధంగా హరితహారం కార్యక్రమాన్ని ఉడతా భక్తితో కాకుండా నిజమైన భక్తితో నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాములు, కుర్మయ్య, సర్పంచ్ మల్లికార్జున్ , ఎంపిటిసి గూడె పార్వతమ్మ, కాశన్న, మహేష్‌రావు, బాలస్వామి తదితరులున్నారు.



గుడ్లనర్వ గ్రామంలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి

మంచి పనులతో మన్ననలు పొందవచ్చు

●జిల్లా వైద్యాధికారి సుధాకర్‌లాల్

పెద్దముద్దునూరు (నాగర్‌కర్నూల్ రూరల్) : మంచిపనులతో తమ సేవా ధృక్పతంతో వైద్యసేవ లందిస్తే చిరస్థాయిగా ప్రజల మన్ననలను పొందవచ్చు నని నాగర్‌కర్నూల్ జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుధాకర్‌లాల్ అన్నారు. పెద్దముద్దునూరు ఆరోగ్య కేంద్రంలో సూపర్‌వైజర్ జుబేదాబేగం పదవీ విరమణ మహోత్సవ కార్యక్రమానికి సోమవారం నాడు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. అన్ని సేవల్లోకెల్లా వైద్య సేవ ఉత్తమమైందని, దానిలో వచ్చిన పేరుప్రతిష్టలు మరే వృత్తిలో రాదన్నారు. బాధ్యత చిన్నదైనా పెద్దదైనా ప్రజలతో మమేకమై సేవలందించడం అందరికి సాధ్యమయ్యేది కాదన్నారు. ఎక్కడ పని చేసినా తన విలువలను తన బాధ్యతలను గుర్తెరిగి పని చేసిన వారికి ఎప్పటికి గుర్తింపు ఉంటుందని ఆయన అన్నారు. రెండు సార్లు ఉత్తమ ఎఎన్ఎమ్‌గా కలెక్టర్ అవార్డు తీసుకున్న జుబేదా బేగం సేవలను ఆయన కొనియాడారు. అప్పట్లోనే ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎన్నో ప్రసవాలను చేసి అందరికి ఆదర్శంగా ఆమె నిలవగలిగారని డాక్టర్ సుధాకర్‌లాల్ అన్నారు. ఈ సందర్భంగా డీప్యూటీ డీఎంహెచ్ ఓ వెంకటదాస్‌తో పాటు పలువురు అధికారులు, సిబ్బంది ఆమె సేవలను ప్రశంసించారు. ఈ సందర్భంగా పదవీ విరమణ పొందిన సూపర్‌వైజర్ జుబేదాబేగంను డీఎంహెచ్ ఓతో పాటు అధికారులు, ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది, వారి కుటుంబసభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ ఓ, డీప్యూటీ డీఎంహెచ్ ఓతో పాటు డీఐఓ సాయినాథ్‌రెడ్డి, టీబీప్రోగ్రాం అధికారి రవిశంకర్, ఆర్బీఎస్‌కె అధికారి రంగస్వామిరెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ సుబ్బారెడ్డి, ఎంపిహెచ్ ఈఓ కేశవులు, సూపర్‌వైజర్లు రజిత, కిష్టమ్మ, టీబీ సూపర్‌వైజర్లు శ్రీను, బాలరాజు, ఎన్ డీవీ చారి, రాజవర్ధన్ రెడ్డి, జ్యోతి, ఎఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.



జుబేదాబేగంను ఘనంగా సత్కరిస్తున్న డీఎంహెచ్ ఓ, ఇతర అధికారులు

మొక్కలు నాటి లక్ష్యాన్ని చేరుకోవాలి

●ప్రత్యేకాధికారి సాయిసుమన్

తాడూరు:హరితహారం పథకంలో భాగంగా ఇచ్చినటువంటి లక్ష్యాన్ని పూర్తి చేసే దిశగా ప్రతి ఒక అధికారి కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి సాయిసుమన్ పేర్కొ న్నారు. సోమవారం రోజు మండల పరిధిలోని ఇంద్రకల్, ఐతోల్ గ్రామాలల్లో ఉన్నటువంటి నర్సరీలను తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీఓ చంద్రశేఖ ర్‌రెడ్డిలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ప్రత్యేకఅధికారి సాయిసుమన్ మాట్లాడుతూ మండలానికి 7లక్షల 60వేల మొక్కలు లక్ష్యం ఉండగా సోమవారం వరకు 1లక్ష 40వేల మొక్కలు మాత్రమే నాటారని మిగిలిన మొక్క లను వెంటనే నాటే దిశగా కృషి చేయాలని సూచించారు. నాటిన టువంటి మొక్కలను ఎండిపోకుండా అవసరమై నటువంటి చర్యలు తీసుకో వాలని ఉపాధిహామీ సిబ్బంది ఆదేశించడం జరిగింది.

●విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి

మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలల్లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు అందించేటటువంటి భోజనం నాణ్యతగా ఉండాలని తహసీల్దార్ చంద్రశేఖర్ వంట మాతలకు సూచించారు. సోమవారం రోజు మండల పరిధిలోని ఇంద్రకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల ప్రత్యేకాధికారి సాయిసుమన్ , ఎంపీడీఓ చంద్రశేఖర్‌రెడ్డిలు ఆకస్మికంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఎవరైనా మధ్యాహ్న భోజనం విషయంలో నిర్లక్ష్యం వహించినట్లయితే అలాంటి వంట మాతలను వంటఏజెన్సీల నుంచి తొలగించడం జరుగు తుందని హెచ్చరించారు.

ఇంటర్వ్యూ

ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

●నాగర్‌కర్నూల్ ఎస్సై బి.వెంకట్‌రెడ్డి



నాగర్‌కర్నూల్‌క్రైం: ట్రాఫిక్ నిబంధనలు పాటించ కుంటే కఠిన చర్యలు తపవని ఎస్సై బి. వెంకట్ రెడ్డి అన్నారు.సోమవారం ఆంధ్రజ్యోతితోమాట్లా డారు.

డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే ఏలాంటి చర్యలు తీసుకుంటారు ?

వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు ఖచ్చితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలి. వాహనాలకు ఇన్సూరెన్స్ ఉండాలి. ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి. లేకుంటే చర్యలు తీసుకుంటాం.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు ?

మద్యం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. రెండు పర్యాయాలు పట్టుబడితే వారి లైసెన్స్‌ను రద్దు చేస్తాం.


గుట్కా, పాన్ మసాలాపై చర్యలు తీసుకుంటున్నారా ?

గుట్కా, పాన్ మసాలాలు విక్రయించొద్దు. విక్రయించినవారిపై కేసులు నమోదు చేస్తాం.

జూరాల నుంచి విడుదలవుతున్న నీరు

కుడి కాలువకు **656** క్యూసెక్కులు
ఎడమ కాలువకు **900** క్యూసెక్కులు
సమాంతర కాలువకు **500** క్యూసెక్కులు
భీమా-**1420** క్యూసెక్కులు
నెట్టెంపాడుకు **750** క్యూసెక్కులు
కోయిల్‌సాగర్‌కు **315** క్యూసెక్కులు
విడుదలవుతున్నాయి.

జల ధార.. జూరాల



- రెండు దశాబ్దాలుగా సాగు నీటిని అందిస్తున్న ప్రాజెక్టు
- ప్రధాన కాల్వల ద్వారా లక్ష ఎకరాలకు నీరు
- కుడి కాల్వ కింద 35,657, ఎడమ కాల్వ కింద 69,084 ఎకరాలు
- 54 టీఎంసీల కేటాయింపునకు గాను వాడుకుంటున్నది 33 టీఎంసీలే..
- కల్వకుర్తి ద్వారా మరో రెండు లక్షల ఎకరాలు సాగు
- నెట్టెంపాడు పూర్తయితే మరింత పెరగనున్న ఆయకట్టు

దశాబ్దకాలంగా జూరాలకు వచ్చిన నీరు (టీఎంసీల్లో)

2001-02	457.690
2002-03	208.737
2003-04	143.629
2004-05	483.788
2005-06	1635.151
2006-07	1609.536
2007-08	1286.834
2008-09	595.667
2009-10	811.087
2010-11	814.459
2011-12	629.952
2012-13	180.542
2013-14	594.021
2014-15	378.901
2015-16	45.775
2016-17	371.163

(ఆంధ్రజ్యోతి, గద్వాల): కృష్ణా బేసిన్‌లో తెలంగాణలో కృష్ణానదిపై ఉన్న ఏకైక ప్రాజెక్టు జూరాల. 9.657 టీఎంసీల సామర్థ్యం తో ఎత్తి పోతల పథకాల ద్వారా రైతులకు సాగునీరు అందిస్తోంది. ప్రాజెక్టుకు కుడి, ఎడమ కాల్వలతోపాటు ఎక్కడా లేని విధంగా సమాంతర కాల్వ ఉంది. గత సంవత్సరం తొలిసారిగా నెట్టెంపాడు నుంచి లక్షన్నర ఎకరాలు, భీమా కింద రెండు లక్షల ఎకరాలు సాగులోకి వచ్చింది. ప్రస్తుతం నారాయణపూర్ డ్యాం నుంచి వరద నీరు వదలడంతో జూరాల నుంచి మూడు రోజులుగా నీటిని వదులుతున్నారు.

జూరాల ప్రస్థానం..

1980లో అప్పటి ముఖ్యమంత్రి టంగుటూరి అంజయ్య శంకుస్థాపన చేశారు. 1980 నుంచి 1996 వరకు ప్రాజెక్టు నిర్మాణం కొనసాగింది. 1996లో తొలిసారిగా అప్పటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూరాల ప్రాజెక్టును జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి అరకొరగా సాగు నీరు అందుతోంది. 2001 నుంచి కుడి, ఎడమ కాలువల కింద లక్ష ఎకరాలు సాగవుతోంది.

● కుడి, ఎడమ కాలువల ద్వారానే సాగు




కుడి కాల్వ కింద 35,657 ఎకరాలు, ఎడమ కాల్వ కింద 69,084 ఎకరాలకు సాగునీరు అందుతోంది. ఇదే కాలువలపైన రైతులు పంపుసెట్టు వేసుకొని అదనంగా మరో 50 వేల ఎకరాలు సాగు చేసుకుంటున్నారు. ఎక్కువగా వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, ఆముదం, కందులు, మిరప పంటలు పండిస్తున్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్‌కు 55 టీఎంసీలు

కృష్ణా నదిలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు 55 టీఎంసీలు కేటాయింపులున్నా ప్రతి ఏటా 30 నుంచి 35 టీఎంసీల నీటిని వాడుకోలేని పరిస్థితి. భీమా-1, 2, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, ఆర్డీఎస్ పనులు పూర్తికాకపోవడం వల్లే పూర్తి స్థాయిలో సాగునీరు అందడం లేదు. ఇవన్నీ పూర్తయితే జూరాల, ఆర్డీఎస్ కింద ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 7.80లక్షల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుంది.

ఎత్తిపోతల పథకాలు ఎప్పటికి పూర్తయ్యేనో..!

జూరాల ప్రాజెక్టు కింద ఉన్న నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం దశాబ్దకాలంగా పూర్తి కావడం లేదు. నెట్టెంపాడు కింద 9 ప్యాకేజీల్లో ఒక్క ప్యాకేజీ కూడా పూర్తి కాని పరిస్థితి. 1142 ఎకరాల భూసేకరణ పేరుతో ఇరిగేషన్ అధికారులు పనులను నిలిపివేశారు. పనులు చేస్తున్న కాంట్రాక్టర్లు విడిచి వెళ్లారు. వారిని తిరిగి రప్పించలేక ఇరిగేషన్ అధికారులు నానా తంటాలు పడుతున్నారు. మిగిలి ఉన్న పనులు పూర్తయితే రెండు లక్షల ఎకరాలు అదనంగా సాగులోకి వస్తుంది. ఇదే రీతిలో భీమా-1, 2 లోను, కోయిల్‌సాగర్‌లో, కల్వకుర్తిలో చాలా పనులు మిగిలి ఉండడంతో జూరాల నుంచి నీటిని ఆశించిన స్థాయిలో తీసుకోలేకపోతున్నారు.

జూరాల ప్రాజెక్టు నిర్మాణ దృశ్యాలు (ఫైల్)

- ముర్రుపాలు మరింత బలవర్ధకం ● శిశువుల ఆరోగ్యానికి శ్రీరామరక్ష
- రోగనిరోధక శక్తిని పెంచుతాయి ● ఆరు నెలల వరకు కచ్చితంగా ఇవ్వాలి
- నేటి నుంచి తల్లిపాల వారోత్సవాలు



అమ్మపాలు.. అమృతం

ప్రతి తల్లి బిడ్డకు జన్మనిస్తుంది. కానీ ఆ బిడ్డ ఆరోగ్యం విషయంలో ఆ తల్లికి అవగాహన లేకపోవడంతో కొన్ని అనర్థాలు జరుగుతున్నాయి. ముఖ్యంగా తల్లి పాలలో బిడ్డ సంపూర్ణ ఆరోగ్యం దాగి ఉందని తెలుసుకోవడం లేదు. కొంత మంది కొన్ని రకాల కారణాలతో బిడ్డకు పాలు ఇవ్వడం లేదు. కొందరు డబ్బాపాలు, మరి కొందరు పొడరు పాలు తాగిస్తున్నారు. దీంతో పుట్టిన పిల్లలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. తల్లిపాల ప్రాధాన్యాన్ని తెలియజెప్పేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏటా తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తోంది. ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు కొనసాగనున్న వారోత్సవాల నేపథ్యంలో తల్లిపాల ప్రాధాన్యం, అందులోని పోషక విలువలు, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం తదితర అంశాలపై 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ (వైద్యవిభాగం) : అమ్మపాలు అమృతంతో సమానం. తల్లి పాలతో పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని, పుట్టిన గంట లోపల వచ్చే ముర్రుపాలు మరింత బలవర్ధకమైనవని వైద్యులు సూచిస్తున్నారు. కానీ కొన్ని అపోహలతో అంతటి విలువైన ముర్రుపాలను నేలపాలు చేస్తున్నారు. అందులో రోగ నిరోధక శక్తిని పెంచే పోషకాలు ఎన్నో ఉంటాయని ప్రతి తల్లి తెలుసుకోవలసిన అవసరం ఉంది. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే తాగించాలని సూచిస్తున్నారు.

పాలిచ్చే వారి సంఖ్య తగ్గుతోంది

పిల్లల సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల పాత్ర వెలకట్టలేనిది. అంతే కాకుండా పోతపాలతో సమస్యలు వస్తాయని శాస్త్రీయంగా రుజువు ఉన్నప్పటికీ తల్లిపాలు ఇచ్చే వారి సంఖ్య తక్కువగా ఉందని చెప్పవచ్చు. ప్రస్తుతం దేశంలో ఏడాదికి 26 మిలియన్ల పిల్లలు పుడుతున్నారు. దీన్నిబట్టి ప్రతి రోజు 70 వేల వరకు జన్మనిస్తున్నారు. అయితే ఇందులో కేవలం 41 శాతం మంది మహిళలు మాత్రమే పుట్టిన గంటలో తల్లిపాలు తాగిస్తున్నారు. కొంత మంది మహిళలు తమ అందాన్ని కాపాడుకోవడానికి పిల్లలకు పాలు పట్టడం లేదు. తల్లిపాల ప్రాముఖ్యంపై అవగాహన లేక మూడు నెలల నుంచే తల్లిపాలు ఆపి వేసి ఇతర ఆహార పదార్థాలు తినిపిస్తున్నారు.

ముర్రు పాలు.. పోషకాల సిరులు

గ్రామీణ ప్రాంతాల్లో ముర్రుపాలపై అపోహలు ఉన్నాయి. కానీ అవి అపోహలు మాత్రమే. వాస్తవానికి ముర్రుపాలల్లో ఉన్న పోషకాలు ఏ ఇతర పదార్థాలలో ఉండవనేది నగ్నసత్యం. అప్పుడే పుట్టిన బిడ్డకు గంటలోపల ముర్రుపాలు ఇవ్వాలి. ఇందులో హై ప్రోటీన్స్, సోడియం క్లోరైడ్, కార్బోహైడ్రేడ్స్, ఫ్యాట్, పొటాషియం, ఇమినోగ్లోబిన్ - ఏ, బీ, ఎంలు ఉంటాయి. ఇన్ని పోషకాలున్న పాలను బిడ్డకు తాగించడం వల్ల ఆరు నెలల వరకు ఎలాంటి వ్యాధులూ సంక్రమించవు. అంతేకాకుండా వారిలో ఐక్యూ కూడా విపరీతంగా పెరుగుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

తల్లిపాలలో పోషకాలెన్నో..

పుట్టిన బిడ్డకు కచ్చితంగా ఆరు నెలల వరకు చుక్క నీటిని కూడా తాగించకుండా కేవలం తల్లిపాలనే తాగించాలి. ఈ పాలలో అనేక రకాలైన ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్, కార్బోహైడ్రేడ్, లైకోజైన్ల వంటి ఎన్నో రకాలైన పోషకాలు ఉంటాయి. తల్లిపాలను తాగించడం వల్ల ఐదు నెలల్లో బిడ్డ ఎదుగుదల వేగంగా ఉంటుంది. అదే సంవత్సరానికి మూడింతలవుతుంది. జీర్ణవ్యవస్థ సాఫీగా ఉంటుంది. ఇన్‌ఫెక్షన్లు దరి చేరవు. ఇందులోని ఇంటర్‌సెరాన్ యాంటీ వైరల్‌గా పనిచేస్తుంది. అదేవిధంగా లాంగ్ చైన్ ప్యాటియాసిస్ ఉండడం వలన మెదడు చురుకుగా పనిచేస్తుంది. తల్లిపాలు తాగే పిల్లల్లో ఐక్యూ కూడా ఎక్కువగా ఉంటుంది.

అమ్మకూ ఆరోగ్యం



శిశువులకు పాలివ్వడం వల్ల తల్లులకు కూడా కొన్ని రకాల వ్యాధులు రాకుండా ఉంటాయి. ప్రధానంగా బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్లను నివారిస్తుంది. బిడ్డకు, తల్లికీ మధ్య మానసిక అనుబంధం పెరుగుతుంది. అంతేకాకుండా తొందరగా మరో గర్భం రాకుండా ఉంటుంది. అయితే ప్రసవం అనంతరం తల్లి బలవర్ధకమైన ఆహారం తీసుకుంటే బిడ్డకు సరిపడినన్ని పాలు ఉత్పత్తి అవుతాయి. బిడ్డకు పాలిచ్చే సమయంలో 2,200 కిలో కెలరీల ఆహారాన్ని తీసుకోవాలి. ప్రోటీన్లు, కార్బోహైడ్రేడ్లు, ఫ్యాట్ ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. మాంసం, చేపలు, పాలతో తయారు చేసిన పదార్థాలు, గుడ్లు, మొలకలు, పండ్లు, ఆకుకూరలు, కాయగూరలు, లివర్ వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

- డాక్టర్ రాధ, గైనిక్ విభాగం, హెచ్‌వోడీ, జనరల్ ఆసుపత్రి

ర్యాలీలు, ఇంటింటి ప్రచారం



తల్లిపాలపై అందరికీ పరిపూర్ణ అవగాహన కల్పించేందుకు ర్యాలీలు నిర్వహిస్తాం. ఇంటింటికీ వెళ్లి తల్లిపాల ఆవశ్యకతను వివరించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హెల్త్, అంగన్‌వాడీ కేంద్రాల యంత్రాంగం ఈ కార్యక్రమంలో పూర్తిగా నిమగ్నమవుతోంది.

- సుధాకర్‌లాల్, స్త్రీవ్యాధి నిపుణులు, నాగర్‌కర్నూల్

తల్లిపాలతో ఎన్నో రోగాలు దూరం



బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వలన ఎన్నో రోగాల నుంచి వారిని కాపాడవచ్చు. తల్లిపాలలో రోగనిరోధక శక్తి ఉండడం వలన డయేరియల్ వ్యాధులు రాకుండా ఉంటాయి. తల్లిపాలు తాగే పిల్లల్లో భవిష్యత్తులో అస్తమా, హైబీపీ, అలర్జీ, చైల్డ్‌హుడ్ క్యాన్సర్, గుండె జబ్బులు వంటి రోగాలు రావని ఇటీవల డబ్ల్యూహెచ్‌వో నిర్వహించిన సర్వేలో తేలింది. గతంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ రెండేళ్ల వరకు తల్లిపాలు ఇవ్వాలని నిర్ణయించింది. కాని ప్రస్తుతం దాన్ని నాలుగు సంవత్సరాలుగా ప్రకటించింది. ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలనే ఉద్దేశంతోనే మహిళా ఉద్యోగినులకు ఆరు నెలల సెలవు కూడా మంజూరు చేస్తోంది. అయితే ప్రతి తల్లి తన బిడ్డకు కూర్చొని మాత్రమే పాలు ఇవ్వాలి. కంగారు తన బిడ్డను ఏ విధంగా సంరక్షిస్తుందో అలాగే బాలింతలు కూడా ఆ పద్ధతిని పాటించాలి. పాలు ఇచ్చిన తర్వాత భుజంపై వేసుకొని బిడ్డ డేపు తీసే వరకు వీపుపై నిమరాలి. మెల్లగా తట్టాలి. అప్పుడే బిడ్డకు పాలు జీర్ణమవుతాయి.

- డా. పరంజ్యోతి, చిన్నపిల్లల వైద్య విభాగం, హెచ్‌వోడి జనరల్ ఆసుపత్రి





" మాకు పదెకరాల భూమి ఉంది. ఇద్దరు కొడుకులు. ఇద్దరికీ పెండ్లి చేసిన. అందరికీ సరిపోయే ఇల్లుంది. రెండు జతల ఎడ్లున్నాయి. పాడికి బర్రెలున్నాయి. నాకు గవర్నమెంట్ నుంచి పింఛన్ కూడా వస్తుంది. మాభూమి, మా ఊరే మాకు ఆధారం. ఇంటిల్లిపాదిమి చేలో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడున్నట్లుండి మాకు భూమి లేకుండా, ఊరూ లేకుండా చేస్తే నా బిడ్డలు బతికేదెట్లా.? మాకు బతుకులు లేకుండా చేసి డ్యాము కడతామంటే ఎలా?" ఉదండాపూర్‌కు చెందిన రైతు గోద చంద్రయ్య ఆవేదన ఇదీ...



" నాకున్న ఒకేఒక్కబిడ్డకు పెళ్లి చేసి అల్లుడిని ఇక్కడికే తెచ్చుకున్నాం. నా ఇద్దరు మనువళ్లని సదివించుకుంటున్నాం. మాకు 5.20 ఎకరాల భూమి ఉంది. మక్కలు, పత్తి పండిస్తాం. నిరుడే రూ.20 లక్షలదాకా ఖర్చు పెట్టి ఇల్లు కట్టించుకున్నాం. ఇప్పుడు డ్యామ్‌కడితే మా ఇల్లుని, భూమిని వదిలి పోవాలంటున్నారు. ఇదేమి కష్టం. పుట్టినప్పటి నుంచి మాకు ఈ ఊరు తప్ప వేరే ఆదెరవు లేదు. నిండా ముంచితే మేం ఎక్కడికి పోవాలి." మహిళా రైతు గొండ్యాల సత్యమ్మ ఆందోళన ఇదీ..



" నా భర్త చనిపోయిండు. మాకు భూమి లేదు. ఊరిని నమ్ముకొని కూలినాలి చేసుకొని నా ఇద్దరు బిడ్డలను చదవించుకుంటున్నా. ఊరినే నమ్ముకొని బతుకుతున్న నాకు ఊరేలేకుంటే ఆధారం ఎవరు? మాలాంటి వారికి దారి చూపించాకే ప్రభుత్వం డ్యాము కట్టాలి." ఉదండాపూర్ గ్రామంలోని మహిళా రైతు కూలీ లక్ష్మమ్మ వేడుకోలు ఇది..



" నాకు నాలుగెకరాల భూమి ఉంది. దాన్ని చేసుకుంటూ మరో 20 బర్రెలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నాం. నాకు నలుగురు పిల్లలు. ముగ్గురమ్మాయిలు, ఒక అబ్బాయి. నలుగురినీ డిగ్రీ చదివిస్తున్నా. ఇంటిల్లిపాదిమి ఉండేందుకు సరిపోయేంత ఇల్లు ఉంది. ఊరిని, భూమిని నమ్ముకొని పాడిని చేసుకుంటూ నా బిడ్డలను చదివించుకుంటూ గుట్టుగా జీవనం సాగిస్తున్నాం. ఇప్పుడు ఊరు ఖాళీ చేస్తే, వేరే చోట నాకు ఉపాధి ఏముంటుంది? నా బిడ్డల్ని చదవించేది ఎలా? వారికి పెళ్ళిళ్ల చేసేది ఎలా? మా గోసలు తీర్చాకే ఇక్కడ డ్యామ్ కట్టాలి." ఇది పాడిరైతు పెంటయ్య ఆవేదన...



" నాకు 200 గొర్రెలు, అయిదెకరాల భూమి ఉంది. పొలం పనిచేసుకుంటూ, గొర్రెలను పెంచుకుంటూ ఉంటాం. గొర్రెల పెంపకం ఆధారంగా జీవితంలో స్థిరపడ్డాం. డ్యామ్ కడితే మంచిదే. కానీ వేరేచోట నేను గొర్రెలు మేపుకునేందుకు వసతి ఉంటుందో? ఉండదో? తెలియడం లేదు. గొర్రెలు పెంచుకునే అవకాశం లేని చోట మాకు ఊరుకట్టిస్తే నా జీవనం అతలాకుతలమే అవుతుంది. మాబాధను కూడా ప్రభుత్వం గమనించాలి." ఇదీ గ్రామానికి చెందిన గొర్రెలపెంపకందారు నాగయ్య వెత..

బతుకు భరోసా ఏదీ..?

● ఉదండాపూర్‌వాసుల ఆవేదన ● ప్రాజెక్టుకు వ్యతిరేకం కాదు ● భూములు కోల్పోయేవారికి మెరుగైన పరిహారం కోసం విన్నపం ● ప్రభుత్వ స్పష్టత కోసం ఎదురుచూపు

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతిప్రతినిధి) : పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా జడ్చర్ల మండలంలో ప్రతిపాదించిన 18 టీఎంసీల ఉదండాపూర్ రిజర్వాయర్ కింద ముంపునకు లోనయ్యే ఉదండాపూర్ గ్రామస్థుల ఆవేదన ఇదీ.. ప్రాజెక్టులు నిర్మించి, ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే ప్రభుత్వ నిర్ణయానికి తామెవరమూ వ్యతిరేకం కాదని, వెలుగు కోసం కొవ్వొత్తిలా కరిగిపోయే మాకు బతుకుపై భరోసా ఇవ్వాలని ఈ గ్రామస్థులు కోరుతున్నారు. ప్రతిపాదిత రిజర్వాయర్ కింద ఉదండాపూర్, వల్లూరు గ్రామాలతో పాటు తుమ్మలకుంటతండా, రేగడిపట్టెతండా, సున్నంగుట్టతండా, ఒంటిగుడిసెతండా, చీమగడ్డ తండా మునకకు గురవుతున్నాయి. ఈ ఆవాసాలతో పాటు ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఆయా గ్రామాల పరిధిలోని సుమారు 5542.32 ఎకరాల భూమి కూడా ముంపునకు లోనవుతోంది. భూములు, ఇళ్లు కోల్పోతున్న నేపథ్యంలో ఇక్కడి నిర్వాసితులు మెరుగైన పరిహారం ఇచ్చి, తమ జీవితాలకు భద్రత కల్పించాలని కోరుతున్నారు. భూములకి ప్రభుత్వం ఇస్తామంటున్న పరిహారం, గ్రామంలో ఇళ్లు కోల్పోయేవారికి ఇచ్చే పరిహారం విషయాల్లో సంతృప్తిగా లేని నిర్వాసితులు తమకు మెరుగైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

సమగ్ర గ్రామీణ వ్యవస్థకు నిదర్శనం ఉదండాపూర్

1200 కుటుంబాలు, 750 ఇళ్లున్న ఉదండాపూర్‌లో సూమారు 3500 మంది జనాభా ఉన్నది. సగటు గ్రామానికి నిదర్శనంగా ఈ గ్రామంలోని ప్రజలు వ్యవసాయం, గొర్రెలు, మేకల పెంపకం, పాడిపశువుల పెంపకం, చేతివృత్తులు, పరిసరాల్లో ఏర్పాటైన కంపెనీల్లో చిన్న ఉద్యోగాలు, సమీప పట్టణాల్లో పెయింటింగులు, ఇళ్ల నిర్మాణ పనులు చేసుకునేవారు, ఆటోలు నడుపుతూ జీవనం సాగించేవారు, గ్రామంలో వ్యవసాయ కూలి పనులు చేసుకొని జీవించే వారు ఉన్నారు. గ్రామంలో దాదాపు 200 పైచిలుకు కుటుంబాలున్న గొర్రెల పెంపకందార్లు సుమారు 10వేల పైచిలుకు గొర్రెలను పెంచుకుంటూ జీవనం వెళ్లదీస్తున్నారు. సాగునీటి వనరులు లేని గ్రామంలో బోరుబావులు, వర్షాధారంగా పంటలు సాగు చేస్తున్నారు. గ్రామాన్ని ఆనుకొని ఉన్న అటవీప్రాంతాన్ని ఆసరాగా చేసుకొని గొర్రెల పెంపకం, పాడిపశువుల పెంపకం కొనసాగుతోంది. గ్రామంలోని మొత్తం కుటుంబాల్లో దాదాపు 85శాతం చిన్న,సన్నకారు రైతులు, వ్యవసాయ కూలీలే ఉండడం ఇక్కడి ప్రజల స్థితిగతులను తెలియజేస్తోంది.

చుట్టూ అభివృద్ధి చెందడంతో ఇక్కడి భూములకు మంచి ధర

ఉదండాపూర్‌కు నలువైపులా ఒకవైపు పోలేపల్లి సెజ్, ఇంకోవైపు జాతీయరహదారి, మరోవైపు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంతో పాటు గ్రామాన్ని ఆనుకొని చిన్నతరహా పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. దీంతో ఇక్కడ ఉపాధి అవకాశాలు మెరుగుపడడంతో పాటు, ఈ ప్రాంతంలోని భూములకు కూడా మంచి డిమాండ్ ఉంది. ఎకరా భూమి కనీసం రూ.15లక్షల వరకు పలుకుతోంది.

భూములకు తక్కువ ధర నిర్ధారించారని నిర్వాసితుల ఆవేదన:

ఉదండాపూర్ రిజర్వాయర్ కింద భూములు కోల్పోయే వారికి ఇచ్చే పరిహారంలో భూములకు తక్కువ ధర నిర్ధారించారని నిర్వాసితులు వాపోతున్నారు. చుట్టూ పరిశ్రమలు, సెజ్ ఉన్ననేపథ్యంలో ఇప్పటికే ఇక్కడ ఎకరా భూమి కనీసం రూ.15లక్షలు పలుకుతోందని, దీన్ని పరిగణనలోకి తీసుకోకుండా ఎకరా మెట్టభూమికి రూ.5.50లక్షలు, తరి భూమికి రూ.6.50లక్షలు నిర్ధారించడం తగదని నిర్వాసితులు చెబుతున్నారు. ఇక్కడున్న మార్కెట్ ధర ఆధారంగా భూములకు ధర కట్టించాలని డిమాండ్ చేస్తున్నారు.

గ్రామాన్ని ఖాళీ చేస్తే జీవనోపాధి దెబ్బతింటుందనే ఆందోళన:

భూములు,ఇళ్లకు పరిహారం తీసుకొని వేరేచోటకు వెళితే అక్కడ తమకు జీవనోపాధి ఎలా అని ఉదండాపూర్ గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ప్రధానంగా వ్యవసాయకూలీలు, గొర్రెల పెంపకందారులు, చేతివృత్తుల వారు ఈ విషయంపై తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్రామాన్ని ఆధారంగా చేసుకొని తామంతా ఏదోరకంగా ఉపాధి పొందుతున్నామని, ఇప్పుడున్నట్లుండి వేరేచోటకు పోతే తమ జీవనానికి భద్రత ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ తాము చేసే పని అక్కడ అవసరమవుతుందా? అని ఒకరు ప్రశ్నిస్తే, ఇప్పుడు గ్రామంలో ఉంటూ సమీపంలోని పరిశ్రమల్లో, పట్టణాల్లో పనులు చేసుకుంటూ జీవితం సాగిస్తున్నామని, వేరేచోటకు వెళితే ఈ ఉపాధి కొనసాగించగలుగుతామా? అని ఆవేదన పడుతున్నారు. భూములు, ఇళ్లకు పరిహారమే కాకుండా తమ జీవనోపాధికి కూడా ప్రభుత్వం భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.



ఉదండాపురం గ్రామపంచాయతీ

8 ఎకరాల భూమి, 20మేకలున్న నేను వేరే చోట ఎలా బతికేది

నాకు 8 ఎకరాల భూమి, 20మేకలున్నాయి. భూమి చేసుకుంటూ, మేకలు మేపుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నా. ఇప్పుడు భూమిని వదులుకొని, ఊరును వదులుకొని వేరేచోటకు పోతే అక్కడ నాకు ఈ జీవనోపాధి ఉంటుందా? వేరే పని తెలియని మేం ఎలా బతకాలో కూడా ప్రభుత్వం ఆలోచించాలి.

- సాయిలు, ఉదండాపూర్ వాసి

బతకుపై భరోసా ఇచ్చాకే ఊరు విడుస్తాం

భూములు, ఇళ్లు కోల్పోయే మాకు భవిష్యత్ పై భరోసా దక్కడం లేదు. భూములకు తక్కువ ధర ఇస్తామంటున్నారు. వేరేచోటకు వెళితే జీవనోపాధి ఎలా కల్పిస్తారో చెప్పడం లేదు. ఇక్కడి మార్కెట్ ధరకనుగుణంగా భూములకు ఎకరాకు రూ.15లక్షల పరిహారంతో పాటు, ఊరువిడిచి వెళ్లే వారికి జీవనోపాధులపైనా స్పష్టమైన భరోసా ప్రభుత్వం నుంచి రావాలి. అప్పుడే మేం గ్రామాన్ని విడిచి, ప్రాజెక్టు పనులకు సహకరిస్తాం.

- రామాంజనేయులు, ఉదండాపూర్ వాసి

నవ్వుల్ నవ్వుల్



మిస్టర్ మేధావి : అరేయ్! ఈ రోజు టీవీలో 30 అడుగుల పామును చూపిస్తారట! కానీ ఏం లాభం నేను మాత్రం కేవలం తోకనే చూడగలను.
నిరంజన్ : అలా ఎందుకు రా?
మిస్టర్ మేధావి : మా టీవీ 24 అంగుళాలదే రా!
నిరంజన్ : !!!!!!!!!!!!!

ఔనా !



ఉత్తరంపై అడ్రస్ రాస్తేనే.. గమ్యస్థానానికి చేరవేస్తారనేది అందరికీ తెలిసిన విషయం. కానీ ఐస్‌లాండ్‌లో అడ్రస్ రాయకపోయినా.. గమ్యం తాలూకు మ్యాప్ గీస్తే సరిపోతుంది.

మీకు తెలుసా?



మనిషి మెదడు పెరుగుదల... 18 ఏళ్లకు ఆగిపోతుంది.

చెప్పగలరా?

సరుకులో ఉన్నా గానీ ఉరుకులో లేను
మరుపులో ఉన్నా గానీ మెరుపులో లేను
గాయంలో ఉన్నా గానీ గానంలో లేను
అయితే ఇంతకీ నేనెవరో చెప్పగలరా?



చిట్టి హృదయాలు

పదకొండు ఫేస్‌బుక్ పోస్టులు.. యాభై ఏడు ఈ-మెయిల్స్.. వంద ఫోన్ కాల్స్.. రెండొందల వాట్సాప్ మెసేజ్‌లు.. మూడొందల ఎస్‌ఎమ్‌ఎస్‌లు... ఐదుగురికి ప్రాణం పోశాయి. ఎలా?

* * *

అందరూ స్కూలు విద్యార్థులే. కానీ అందరిలోనూ ఏదో చేయాలనే ఆరాటమే. వాళ్ల ముందున్నది.. కొండంత లక్ష్యం అయినా అధైర్యపడకుండా అడుగు ముందుకు వేశారు. హృదయ సంబంధ లోపంతో బాధపడుతున్న 41 మంది చిన్నారుల బతుకుల్లో నవ్వుల వెలుగులు పూయించారు.

అద్భుతం చేశాయ్!

కాంజెన్షియన్ హార్ట్ డిసీజ్(సీహెచ్‌డీ).. అంటే హృదయాకార లోపంతో పుట్టడం. ప్రపంచవ్యాప్తంగా ఎంతో మంది చిన్నారులు ఈ వ్యాధితో బాధపడుతున్నారు. మన దేశంలో ఏటా 1.6 లక్షల పిల్లలు.. హృదయ సంబంధ లోపాలతో పుడుతున్నారు. వారిలో దాదాపు 78 వేల మంది చనిపోతున్నారు. 33 శాతం మంది మాత్రమే ఈ వ్యాధికి చికిత్స చేయిస్తున్నారు. పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు మాత్రం తమ పిల్లలకు ప్రాణాంతక వ్యాధి ఉందని తెలిసినా.. నయం చేయించడానికి తగినంత డబ్బులు లేక వారిని కోల్పోతున్నారు. ఎంతో తీవ్ర సమస్యగా పరిణమిస్తున్న దీని గురించి తెలుసుకున్న 'ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బెంగళూరు నార్త్' (డీపీఎస్‌బీఎన్) విద్యార్థులు తమ వంతుగా ఏమైనా చేయాలని భావించారు. అందుకోసం 60 రోజుల్లో 20 లక్షల రూపాయల విరాళాలు సేకరించడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. సీహెచ్‌డీతో బాధపడే పేద చిన్నారులకు గుండె ఆపరేషన్ చేయించే ఉద్దేశంతో 'డీపీఎస్ బిగ్ హార్ట్స్' పేరుతో ఆన్‌లైన్ క్యాంపెయిన్‌కు శ్రీకారం చుట్టారు. 'ఫ్యుయల్ ఏ డ్రీమ్' ఆన్‌లైన్ క్రౌడ్ ఫండింగ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో క్యాంపెయిన్‌ను ముందుకు నడిపించారు.

ఇంటింటికీ వెళ్లి విరాళాలు సేకరించాలంటే.. ఎంతో సమయం వృథా అవుతుంది. అందుకే విద్యార్థులంతా ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకున్నారు. విద్యార్థులు తమ కాంటాక్ట్ లిస్ట్‌లో ఉన్న వాళ్ల అందరికీ మెసేజ్‌ల రూపంలో తమ సందేశాన్ని పంపించారు. ఫేస్‌బుక్, యూట్యూబ్, వాట్సాప్, ఈ-మెయిల్.. ఇలా ప్రతి మాధ్యమాన్నీ వాడుకున్నారు.

- ఒక పిల్లోడికి 'గుండె ఆపరేషన్' చేయించాలంటే.. కనిష్ఠంగా 40 వేల రూపాయలు ఖర్చవుతుంది.
- 'డీపీఎస్‌బీఎన్'లో చదువుతున్న యాభై మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ఈ క్యాంపెయిన్‌లో పాల్గొన్నారు.
- ఒక్కో విద్యార్థి విరాళాల ద్వారా మినిమమ్ 40 వేల రూపాయల సేకరించాలి.
- ఈ క్యాంపెయిన్ ద్వారా విద్యార్థులు 17 లక్షల రూపాయలను సేకరించారు. దాదాపు 41 మంది పేద చిన్నారులకు ఆయువు పోశారు.

'రెండు నెలల్లోనే.. మా విద్యార్థులు 41మంది చిన్నారుల జీవితాలను కాపాడారంటే. ఒక్కసారి ఊహించండి.. మనం తలుచుకుంటే ఎంతోమందికి జీవితాన్నివ్వగలం. సంతోషాలను పంచగలం. మంచి కోసం సమయాన్ని కేటాయించండి. వీలైనంత సాయం చేయండి. అందుకోసం టెక్నాలజీని వాడుకోండి'

- డీపీఎస్‌బీఎన్ ప్రిన్సిపాల్



'24 గంటల్లోనే నేను అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాను. 40 వేలు పోగయ్యాయి. నాకు డబ్బులు ఇచ్చిన వాళ్లంతా సాయం చేయలేదు. ఓ ప్రాణాన్ని కాపాడారు. కేవలం ఒకే ఒక్క రోజులో.. ఓ ప్రాణం నిలబడింది. అప్పుడే నాకో ఆలోచన మొదలైంది. ఎంతోమంది మనసున్నవారున్నారు. సాయం చేయడానికి ముందుకు వస్తున్నారు. ఇక్కడితో ఆగిపోకూడదని అనుకున్నాను. ఐదు వారాలు నిరంతరాయంగా ఫోన్‌కాల్స్, మేసేజెస్, ఈమెయిల్స్ చేస్తూనే ఉన్నాను. నా ప్రయత్నం ఫలించింది. మొత్తంగా 2 లక్షల ఐదు వందల రూపాయల విరాళాలు సేకరించాను. ఐదుగురు చిన్నారుల ప్రాణం కాపాడాను. ఈ ఆనందాన్ని మాటల్లో చెప్పలేకపోతున్నాను'


- క్రిష్ చెంగప్ప

పదవినోదం

ఆధారాలకు సరైన ఆంగ్లపదాలను గడుల్లో రాయండి

1. మంచు			W
2. తక్కువ			W
3. విల్లు			W
4. ఆవు			W
5. వరుస			W

బొమ్మ గీయండి



జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. సపంమీ ▸ ....
2. జబులు ▸ ....
3. వుకొలు ▸ ....

దారి కనుక్కోండి




జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. CWRO ▸ ....
2. CERA ▸ ....
3. DWIN ▸ ....

- పత్తిపాక అంకిత, హైదరాబాద్

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా? : సమయం జంబ్లింగ్ వర్డ్స్ : 1.CROW 2.RACE 3.WIND
జంతర్‌మంతర్ : 1. సమీపం 2. జలుబు 3. కొలువు పదవినోదం : 1.dew 2.low 3.bow 4.cow 5.row 6.new

At present member nations of NATO?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. **ICC Women's Cricket World Cup 2017 won by…**
   1) England 2) India
   3) South Africa 4) Australia
2. **105th Indian Science Congress 2018 to be held in**
   1) Osmania University, Hyderabad
   2) S.V.University, Tirupati
   3) University of Mysore, Mysore
   4) University of Mumbai, Mumbai
3. **Find the wrong pair?**
   1) National Voters Day : January 25
   2) National Science Day : February 28
   3) National Mathematics Day : March 22
   4) National Civil Services Day : April 21
4. **Name the largest economy in the European Union (EU)?**
   1) United Kingdom 2) France
   3) Germany 4) None of these
5. **Which union ministry has launched an online complaint system "sexual harassment e-box" at workplace?**
   1) Ministry of Home Affairs
   2) Ministry of Law and Justice
   3) Ministry of Women and Child Development
   4) Ministry of Human Resource Development
6. **The United Nations declared 2017 as…..**
   1) International Year of Family Farming
   2) International Year of Soils
   3) International Year of Pulses
   4) International Year of Sustainable Tourism for Development
7. **Nobel Prizes are awarded every year in …..**
   1) 5 categories 2) 6 categories
   3) 7 categories 4) 8 categories
8. **Find the Indirect Tax?**
   1) Income Tax 2) Corporate Tax
   3) Gift Tax 4) Goods and Service Tax
9. **National Democratic Alliance (NDA) was founded in**
   1) 1998 2) 1999 3) 2000 4) None of these
10. **At present member nations of NATO?**
    1) 27 2) 28 3) 29 4) None of these
11. **Who is associated with Bachpan Bachao Andolan?**
    1) Medha Patkar 2) Anna Hazare
    3) Baba Amte 4) Kailash Satyarthi
12. **Income Tax Day observed every year in India on…..**
    1) June 29 2) July 24
    3) August 29 4) September 15
13. **Which country has recently declared total independence from IMF and World Bank (WB)?**
    1) North Korea 2) South Korea
    3) Bolivia 4) Myanmar
14. **Who is Takehiko Nakao?**
    1) The President of New Development Bank
    2) The President of Asian Development Bank
    3) The President of World Bank
    4) The President of Asian Infrastructure Investment Bank
15. **Who is the captain of Indian Cricket Team in ICC Women's World Cup 2017?**
    1) Harmanpreet Kaur 2) Poonam Raut
    3) Rajeshwari Gayakwad
    4) Mithali Raj
16. **Mossack Fonseca & Co., a law firm and corporate service provider, belongs to**
    1) Mauritius 2) Trinidad and Tobago
    3) Jamaica 4) Panama
17. **Ram Nath Kovind, the 14th President of India, assumed office on…..**
    1) 24 July 2017 2) 25 July 2017
    3) 26 July 2017 4) 27 July 2017
18. **Who was conferred with the Japan's imperial decoration 'Order of the Rising Sun' award for his contribution to fostering Japan-India ties?**
    1) Veerappa Moily 2) Shashi Tharoor
    3) Ashwani Kumar 4) None of these
19. **Rahul Chaudhari is associated with which sport?**
    1) Billiards 2) Hockey
    3) Shooting 4) Kabaddi
20. **Who among the following person is NOT associated with BRICS countries?**
    1) Mauricio Macri 2) Vladimir Putin
    3) Jacob Zuma 4) Xi Jinping
21. **Which of the following is correct regarding Grand Slim (Tennis) 2017?**
    1) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Australia Open 2017, by defeating Rafael Nadal (Spain).
    2) Rafael Nadal (Spain) is the winner of Men's Singles in French Open 2017, by

FOR ALL COMPETITIVE EXAMS

defeating Stan Wawrinka (Switzerland).
    3) Roger Federer (Switzerland) is the winner of Men's Singles in Wimbledon Open 2017, by defeating Marin Cilic (Croatia).
    4) All of the above

22. **Who is the ambassador for Central Government's flagship Skill India campaign, with the National Skill Development Corporation?**



    1) Amitabh Bachchan
    2) Shah Rukh Khan
    3) Priyanka Chopra 4) None of these
23. **Match the following?**

Company	Chairman
A. Amazon.com	(i) Mary Barra
B. General Motors	(ii) Jeff Bezos
C. IBM	(iii) Larry Ellison
D. Orcale Corporation	(iv) Mark Zuckerberg
E. Facebook	(v) Ginni Rometty

	A	B	C	D	E
1)	(v)	(iv)	(iii)	(ii)	(i)
2)	(i)	(ii)	(iii)	(iv)	(v)
3)	(i)	(iii)	(v)	(ii)	(iv)
4)	(ii)	(i)	(v)	(iii)	(iv)

24. **Shikha Sharma is the MD & CEO of……**
    1) Kotak Mahindra 2) AXIS Bank
    3) HDFC Bank 4) ICICI Bank
25. **The Fiscal Responsibility and Budget Management (FRBM) Committee headed by...**
    1) Arvind Subramanian
    2) Arvind Panagariya
